నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ఆర్మీ వాహనం బోల్తా.. ఏడుగురు జవాన్ల మృతి

శ్రీనగర్, మే 27: జవాన్లు ప్రయాణిస్తున్న ఆర్మీ వాహనం అదుపు తప్పి, లద్దాఖ్‌లోని ష్యోక్ నదిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు మంది జవాన్లు మృతి చెందారు. మిగతా జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. "పర్తాపూర్ క్యాంప్ నుంచి 26 మంది జవాన్లు వాహనంలో బయల్దేరారు. ష్యోక్ నది దగ్గర ఆ వాహనం స్కిడ్ అయి.. నదిలో పడిపోయింది. ఏడుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మిగతా జవాన్లు గాయాల పాలయ్యారు" అని ఆర్మీ ఓ ప్రకటన విడుదల చేసింది.

ఈ ఘటనలో గాయపడ్డ జవాన్లను ఆర్మీ ఫీల్డ్ ఆస్పత్రికి తరలించామని ఆర్మీ పేర్కొంది. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు ఆర్మీ పేర్కొంది. తీవ్రంగా గాయపడి, ఇబ్బందులున్న వారిని ఎయిర్ అంబులెన్స్‌లో వెస్ట్రన్ కమాండ్‌కు తరలిస్తామని ఆర్మీ పేర్కొంది.

హైదరాబాద్ శనివారం 28-5-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 238 పేజీలు:4 వెల: రూ.1/-

చిమ్మటి చీకట్లను చీల్చుకుంటూ... దేదీప్యమాన వెలుగుల్లోకి

విద్యుత్తు రంగంలో విప్లవాత్మక మార్పులు

తెలంగాణ విజయం...దేశానికే ఆదర్శం

హైదరాబాద్, మే 27:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం పరిస్థితి అంధకార బందురం. కరెంటు రాకడ, ప్రాణం పోకడ ఎవరికీ తెలిసేది కాదు. ఆనాడు కరెంటు పోతే కాదు. వస్తే వార్త. పేరుకే కరెంటు... కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకునే పరిస్థితి. కోతలే కోతలు. పవర్ హాలీ డేలు. పరిశ్రమలకు ఏనాడూ సరి పడా కరెంటు ఇచ్చిన పాపాన పోలేదు. గృహావసరాలు అసలే తీరలేదు. రైతాంగం అరి గోస పడ్డది. కరెంటు కష్టాలు అన్నీ ఇన్నీ కావు. నాణ్యతలేని కరెంటుతో ఇంట్లో ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, టీవీలు కాలిపోయేది. రైతాంగానికి పేరుకే 9 గంటల కరెంటు... అరకొరగా వచ్చే కరెంటు తక్కువలు ఎక్కువలతో...ట్రాన్స్‌ఫార్మార్లు, మోటార్లు కాలిపోయేది. ఫీజులు ఎగిరిపోయేవి. అవి బాగు కావడానికి రోజులు పట్టేది. దీంతో పంటలు ఎండేవి. రాత్రిళ్ళు ఇచ్చే కరెంటు కోసం రైతులు భార్యా బిడ్డలను వదిలి బావుల దగ్గర పడుకునేది. చీకట్లో కరెంటు షాక్ లు కొట్టి, పాములు, తేళ్ళు కుట్టి చనిపోయిన రైతులెందరో! ట్రాన్స్ ఫార్మర్ల మీద ఫీజులు వేయడానికని వెళ్ళి మృత్యువాత పడ్డ రైతులకు లెక్కలేదు. కరెంటు ఉండేది కాదు. ప్రజలకు మంచినీరు అందేది కాదు. ఎండా కాలం వస్తే ఉక్కపోతే. చెప్పుకునే దిక్కులేని దిక్కుమాలిన పరిస్థితులు ఆనాటివి.

ఈ కష్టాల కడలిని ఈదుతూనే ఈ బతుకులు మాకొద్దని ప్రజలంతా ఇప్పటి సిఎం అప కెసిఆర్ నేతృత్వంలో ఉద్యమించారు. 14 ఏండ్ల అవిశ్రాంత, శాంతియుత పోరాటం చేశారు. తెలంగాణ వస్తే ఏమొస్తద? అని వెక్కిరించారు. మీ తెలంగాణల కరెంటు ఉండదు. ఉత్పత్తి కేంద్రాలు లేవు. మీరంతా చీకట్లో మగ్గాలె. అవహేళన చేశారు.

తెలంగాణ వచ్చింది. 60 ఏండ్ల కల ఆవిష్కారమైంది. ఉద్యమ నేత కెసిఆర్, సీఎం అవడం అదృష్టంగా మారింది. పట్టుపట్టి సీఎం కెసిఆర్ విద్యుత్ రంగంపై దృష్టి పెట్టారు. అదే పనిగా పదే పదే సమీక్షిస్తూ, అతి తక్కువ కాలంలో అనుకున్నది సాధించారు. తెలంగాణలో విద్యుత్ వెలుగులు విరజిమ్మారు.

ఒకవైపు రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొంటూనే, అవసరమైన మేర కొనుగోలు చేస్తూ, ఇవ్వాళ కరెంటు మిగులు రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారు. ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండా, పవర్ హాలీడేల స్వస్తి పలికి, నాణ్యమైన కరెంటును 24 గంటల పాటు నిరంతరాయంగా అందిస్తున్నారు. ఇవ్వాళ దేశంలో 24 గంటల కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.

అన్నిరంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో వెలుగు జిలుగుల రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. అంతులేని కరెంటు కోతలు, పవర్ హాలిడేల నుండి ఆనతి కాలంలోనే తెలంగాణ శాశ్వత విముక్తిని సాధించింది. తలసరి విద్యుత్తు వినియోగంలో తెలంగాణ దేశంలోనే నంబర్ 1 గా నిలిచింది.

తేదీ 02.06.2014లో రాష్ట్ర స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 7,778 మెగావాట్లు కాగా, నేడు 01.04.2022 నాటికి 17,305 మెగావాట్లకు పెరిగింది.

సోలార్ విద్యుదుత్పత్తిలో గత ఎనిమిదేళ్ళలో 74 మెగావాట్ల నుండి 4,431 వేల మెగావాట్లకు రికార్డు స్థాయి పెరుగుదల సాధించింది.

పైగా గరిష్ట డిమాండ్ 5,661 మెగావాట్ల నుండి 14,160 మెగావాట్లకు చేరింది.

గ్రిడ్ విద్యుత్ వినియోగం 128 మెగా యూనిట్ల నుండి 283.83 మెగా యూనిట్లకు పెరిగింది.

ట్రాన్స్ కో లో...

ఇదే సమయంలో 400 కెవి. సబ్ స్టేషన్‌లు 6 మాత్రమే ఉంటే వాటిని 23 కి పెంచుకున్నం

220 కెవి. సబ్ స్టేషన్‌లు 51 మాత్రమే ఉంటే వాటిని 98 కి పెంచుకున్నం

132 కెవి. సబ్ స్టేషన్‌లు 176 మాత్రమే ఉంటే వాటిని 247 కి పెంచుకున్నం

మొత్తం ఇహెచ్‌టి సబ్ స్టేషన్‌లు 233 మాత్రమే ఉంటే, వాటిని 368కి పెంచుకున్నం

మొత్తం ఇహెచ్‌టి పొడవు 16,379 మాత్రమే ఉంటే, వాటిని 27,375కి పెంచుకున్నం

ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని 14,973 మెగావాట్లు ఉంటే వాటిని 38,426కి పెంచుకున్నం.

డిస్కంలలో...

33 కెవి సబ్ స్టేషన్ల సంఖ్యను 2,138 నుండి 3,159కి పెంచుకున్నం

33కెవి, 11 కెవి, ఎల్ టీ ల పొడవుని 4.89 లక్షల నుండి 6.58 లక్షలకు పెంచుకున్నం

పిటిఆర్ లను సంఖ్యను 3,272 నుండి 5,598కి పెంచుకున్నం

డిటిఆర్ ల సంఖ్యను 4.67 లక్షల నుండి 8.09 లక్షలకు పెంచుకున్నం

మరోవైపు వినియోగదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది

వ్యవసాయ సర్వీసులు 19.03 లక్షల నుండి 26.45 లక్షలకు పెరిగాయి. అంటే 40శాతం పెరిగాయి.

రాష్ట్రంలో మొత్తం సర్వీసులు 1.11 కోట్ల నుండి 1.71 కోట్లకు పెరిగాయి. అంటే 54శాతానికి పెరిగాయి.

17 వేల మెగావాట్ల గరిష్ట డిమాండ్ వచ్చినా తట్టుకునే విధంగా విద్యుత్ పంపిణీ, సరఫరా వ్యవస్థలను ప్రభుత్వం బలోపేతం చేసింది.

కొత్తగూడెం జిల్లలో భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయింది. శరవేగంగా నల్లగొండ జిల్లాలో యాదాద్రి ఆల్ట్రా మెగా ప్రాజెక్టు నిర్మాణమవుతున్నది.

విభజన సమయంలో పోలవరం ప్రాజెక్టులో మన వాటా మనకు దక్కుండా గండి కొట్టి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపారు. దీంతో పాటు మనకు దక్కాల్సిన విద్యుత్ వాటాను కూడా కోల్పోయాం.

అయినా, వెరవకుండా, ఆంధ్రప్రదేశ్ కు దీటుగా, మొత్తం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో 24 గంటల విద్యుత్ ని అందించలగుతున్నాం. ఇది కచ్చితంగా సిఎం కెసిఆర్ సాధించిన అద్భుత విజయం. విద్యుత్ రంగంలో తెలంగాణ విజయం. దేశానికే ఆదర్శం.

ఔట్ సోర్సింగ్ వ్యక్తుల క్రమబద్ధీకరణ:

తక్కువ వేతనాలతో కాంట్రాక్టర్లతో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ వ్యక్తులు23,667 మంది సర్వీసులను క్రమబద్ధీకరించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ

ఇదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి పూర్తిగా ఉచితంగా నాణ్యమైన విద్యుత్ ని అందించడమే కాకుండా, నాయీ బ్రాహ్మణులకు, దోబీ ఘాట్లకు, లాండ్రీ షాపులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ని అందిస్తున్నది. 50శాతం సబ్సిడీని చేనేత రంగానికి అందిస్తున్నది.

వ్యవసాయానికి పూర్తి ఉచితంగా విద్యుత్ సరఫరా

-దేశంలో వ్యవసాయానికి 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.

-దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఉచిత విద్యుత్ ప్రకటించినా, ఆ రాష్ట్రాల్లో ఇచ్చేది కేవలం 7 గంటలు మాత్రమే.

-రాష్ట్రంలో 40 శాతం విద్యుత్తు, కేవలం వ్యవసాయరంగానికే సరఫరా అవుతున్నది.

-ఈ విధంగా విద్యుత్ సరఫరా, తెలంగాణలో వ్యవసాయ విప్లవానికి దారి తీసింది.

-తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూ.3,196 కోట్ల వ్యయంతో 6.39 లక్షల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లను కొత్తగా ప్రభుత్వం కల్పించింది.

-తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 25.63 లక్షలకు పెరిగింది.

-2014-15 సంవత్సరం నుండి ఇప్పటివరకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును సరఫరా చేయడం కోసం ప్రభుత్వం రూ.39 వేల 200 కోట్లను సబ్సిడీగా అందజేసింది.

చేనేతలకు చేయూతగా 50 శాతం విద్యుత్ రాయితీ

చేనేతలను ఆదుకునేందుకు 2014 -15 నుంచి రాష్ట్రంలో 5 హెచ్ పీ లోడ్ తో నడుస్తున్న పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం విద్యుత్తు రాయితీని తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నది.

రాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచి ఇప్పటి వరకు రూ.34.50 కోట్లను 10,000 పవర్ యూనిట్లకుగాను విడుదల చేసింది.

దోబీ ఘాట్లకు, లాండ్రీలకు, నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు

-ప్రభుత్వం రజకుల దోబీ ఘాట్లకు, లాండ్రీలకు, నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించింది.

పౌల్ట్రీ, టెక్స్‌టైల్ రంగాల వారికి రూ.2 సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నది.

వ్యవసాయ, ఇతర అన్నిరంగాలకు కలిపి క్రాస్ సబ్సిడీ, సబ్సిడీగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు ఈ ఆర్థిక సంవత్సరం రూ.13,100 కోట్లు చెల్లిస్తున్నది.

కేంద్రం సహాయ నిరాకణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సబ్‌స్టేషన్లు, లైన్లు, పంపిణీ సామర్థ్యం గణనీయంగా పెంచుకున్నాం. అందుకోసమే సంస్థలు రూ.35 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేసుకున్నా యి. కేంద్ర సంస్థలైన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆర్‌ఈసీలు రుణాలను, 12 శాతం మేర వడ్డీకి ఇస్తాయి. ఈ వడ్డీ శాతం వ్యక్తిగత రుణాలపై బ్యాంకులు విధించే వడ్డీ శాతం కన్నా ఎక్కువ. అంతేకాకుండా ఇంటర్‌స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టం కింద పీజీసీఎల్‌కు రూ.1580 కోట్లు చెల్లించాలి.

ఒకే ఒక్కసారి విద్యుత్ చార్జీల పెంపు

ఈ పరిస్థితుల్లో విద్యుత్ సంస్థలు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 18 శాతం చార్జీల పెంపుదలకు రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ సిఫారసు చేసింది. రాబోయే ఏడాదిలో 74,727 మిలియన్ యూనిట్ల కొనుగోలు, రూ.53,054 కోట్ల రెవెన్యూ అవసరాలను అంచనా వేశాయి. కమిషన్ రూ.48,708 కోట్ల అవసరాలకు అనుమతినిస్తూ రూ.6,831 కోట్ల చార్జీల పెంపుదల ప్రతిపాదనలకు గాను రూ.5,596 కోట్ల పెంపుదలకు అనుమతినిచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేండ్లలో మొదటిసారి స్వలంగా కరెంటు చార్జీలను పెంచింది.

విద్యుత్ చార్జీలను ప్రధానంగా ఉత్పత్తి వ్యయం, సరఫరా, పంపిణీ వ్యయాలు ప్రభావితం చేస్తాయి. 2014-2015లో టన్ను బొగ్గుకు రూ.50గా ఉన్న క్లీన్ ఎనర్జీ సెస్ ప్రస్తుతం రూ.400లకు పెరిగింది. అదేవిధంగా గత ఐదారేండ్లలో రెట్టింపైన చమురు, గ్యాస్ ధరల వల్ల బొగ్గు రవాణా, రైల్వే రవాణా చార్జీలు కూడా పెరిగాయి. మొత్తంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం భారీగా పెరిగింది.

తెలంగాణలోనే విద్యుత్ ఛార్జీలు తక్కువ..

మనిషి నిత్య జీవితంతో పెనవేసుకున్న అతి కీలకమైన అంశం విద్యుత్తు. కరెంటు సరఫరాలో చిన్న అంతరాయం ఏర్పడినా జన జీవనం స్తంభించి పోయేంతగా విద్యుత్ వినియోగం జరుగుతున్నది.

కరోనా కష్ట కాలంలోనూ విద్యుత్ ఉద్యోగులు బాగా పని చేశారు

మానవాళి ఊహించని కరోనా మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, సామాజిక పరిస్థితులను తీవ్ర ప్రభావితం చేసింది. ఇంతటి విపత్కర పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రజలు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదు. దీనికోసం ప్రభుత్వం, విద్యుత్‌సంస్థలు, విద్యుత్ ఉద్యోగులు నిరంతరం శ్రమించారు. ఈ క్రమంలో వాళ్లు ప్రాణాలను కూడా ఫణంగా పెట్టారనడంలో సందేహం లేదు.

భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెరగకుండా అంతర్గత సామర్థ్యాన్ని పెంపొందించుకొని లాభాల దిశగా పయనించాల్సిన బాధ్యత విద్యుత్ సంస్థలు, ఉద్యోగులపైన ఉన్నది. సాంకేతిక, వాణిజ్య నష్టాలను తగ్గించుకొని లాభాలనిచ్చే వాణిజ్య, పారిశ్రామిక అమ్మకాలను పెంచుకోవడం ద్వారా సంస్థల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవడానికి గణనీయమైన అవకాశాలున్నాయి. ఇందుకు సిఎం కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్ర విద్యుత్ సంస్థలకు తమ పూర్తి సహకారాన్ని అన్ని విధాలుగా అందిస్తున్నది.

పవర్ సెక్టార్ యొక్క ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లు

(01.05.2022 నాటికి)

24 గంటల ఉచిత వ్యవసాయ సరఫరా:

24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

26.60 లక్షల వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విద్యుత్

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం 2014-15 నుండి 2021-22 వరకు రూ.30,155 కోట్ల సబ్సిడీ

కొత్త వ్యవసాయ సేవలు:

రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా 7.57 లక్షల వ్యవసాయ సర్వీసులు విడుదలయ్యాయి.

ట్రాన్స్మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంలో పెట్టుబడి:

24 గంటలపాటు విద్యుత్ సరఫరా, పంపిణీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి ట్రాన్స్‌కో మరియు డిస్కమ్‌ల ద్వారా 2014 నుండి ఇప్పటి వరకు రూ.36,227 కోట్లు పెట్టుబడి పెట్టారు.

దేశీయ వినియోగదారులకు టారిఫ్ సబ్సిడీ

ప్రభుత్వం 2014-15 నుండి 2021-22 వరకు రూ.10,826 కోట్ల సబ్సిడీని అందించింది.

దాదాపు 1కోటి 41లక్షల 952 లబ్ధి పొందే దేశీయ వినియోగదారులకు సబ్సిడీ టారిఫ్ కోసం ప్రతి సంవత్సరం వినియోగదారులు.

SC & ST వినియోగదారులకు సబ్సిడీ: - :

ప్రభుత్వం ప్రతి నెలా 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందజేస్తోంది

5,12,707 గా వినియోగదారులు మరియు 2,85,520 గా వినియోగదారులు.

నయీ బ్రాహ్మణులు మరియు ధోభి ఘాట్‌లకు సబ్సిడీ :-

28,464 మంది నాయీ బ్రాహ్మణులు/కేశవులకు ప్రభుత్వం 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది.

కటింగ్ సెలూన్లు మరియు 52,440 ధోభి ఘాట్‌లు/లాండ్రీ దుకాణాలు.

పౌల్ట్రీ ఫారాలు మరియు పవర్ లూమ్‌లకు సబ్సిడీ :-

ప్రభుత్వం 6467 పౌల్ట్రీ ఫారాలకు రూ.2.00/యూనిట్ సబ్సిడీని అందిస్తోంది మరియు

2015 నుండి 5047 పవర్ లూమ్‌లకు రూ.2.00/యూనిట్.

పల్లెప్రగతి మరియు పట్టణ ప్రగతి :-

పెట్టుబడితో పంపిణీ నెట్‌వర్క్‌ని సరిదిద్దడం జరిగింది

పల్లెప్రగతి కింద రూ.333 కోట్లు 41.98 లక్షల మంది వినియోగదారులకు లబ్ధి చేకూర్చింది.

పెట్టుబడితో పంపిణీ నెట్‌వర్క్‌ని సరిదిద్దడం జరిగిందిపట్టణప్రగతి కింద రూ.134 కోట్లు 23.15 లక్షల మంది వినియోగదారులకు లబ్ధి చేకూర్చింది.

టారిఫ్ సబ్సిడీ:-

తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీ కింద రూ. 10,602 కోట్లు 2022-23 సంవత్సరంలో పంపిణీ సంస్థలు ఉచిత విద్యుత్ సరఫరాను అందించడానికి 26.60 లక్షల మంది వ్యవసాయ వినియోగదారులు మరియు గృహ వినియోగదారులకు సబ్సిడీ విద్యుత్.

ఔట్ సోర్సింగ్ వ్యక్తుల క్రమబద్ధీకరణ:-

తక్కువ వేతనాలతో కాంట్రాక్టర్లతో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ వ్యక్తులు 23,667 మంది సర్వీసులను క్రమబద్ధీకరించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ.

హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం.. 11 మంది శిశువులు సజీవ దహనం

న్యూఢిల్లీ, మే 27:పశ్చిమ ఆఫ్రికాలోని సెనెగల్ దేశంలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఓ ఆస్పత్రిలోని చిన్నపిల్లల వార్డులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో 11 మంది నవజాత శిశువులు సజీవదహనం చెందారు. మరో ముగ్గురు శిశువులను ప్రాణాలతో రక్షించారు. 11 మంది శిశువులు మృతి చెందడంతో ఆ దేశ అధ్యక్షుడు మాకీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించారు. శిశువుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తివోయానేలోని అబ్దుల్ అజిజ్ సై దబాఖ్ హాస్పిటల్‌లోని చిన్న పిల్లల వార్డులో బుధవారం నాడు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగలు కమ్ముకోవడంతో ఊపిరాడక పిల్లలు మృతి చెందారు. శిశువులు మృతి చెందడంతో వారి తల్లిదండ్రులు షాక్‌లోకి వెళ్లారు. ఎలక్ట్రిక్ షాక్ కారణంగానే అగ్నిప్రమాదం సంభవించినట్లు ఆస్పత్రి వర్గాలు ప్రాథమికంగా నిర్ధారించాయి. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఇంటీరియర్ మినిస్టర్ ఆంటోనీ డైమో ఆదేశించారు.

భారత్‌లో అతిపెద్ద డ్రోన్ వేడుక 'భారత్ డ్రోన్ మహోత్సవ్-2022'ను ప్రారంభించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మే 27:భారతదేశంలో అతిపెద్ద డ్రోన్ వేడుక- "భారత్ డ్రోన్ మహోత్సవ్-2022"ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన 'కిసాన్ డ్రోన్' పైలట్లతో సంభాషించడమే కాకుండా బహిరంగ డ్రోన్ ప్రదర్శనలను తిలకించడంతోపాటు ప్రదర్శన కేంద్రంలో అంకుర సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు. కేంద్రమంత్రులు శ్రీ నరేంద్ర సింగ్ తోమర్, శ్రీ గిరిరాజ్ సింగ్, శ్రీ జ్యోతిరాదిత్య సింధియా, శ్రీ అశ్వనీ వైష్ణవ్, శ్రీ మన్సుఖ్ మాండవ్య, శ్రీ భూపేంద్ర యాదవ్ సహా పలువురు రాష్ట్ర మంత్రులు, డ్రోన్ పరిశ్రమల అధిపతులు, పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి 150 డ్రోన్ పైలట్ ధ్రువీకరణ పత్రాలను ప్రదానం చేశారు.

అనంతరం ప్రధానమంత్రి ప్రసంగిస్తూ- డ్రోన్ల రంగంపై తనకుగల ఉత్సాహాన్ని, ఆసక్తిని వెల్లడించారు. డ్రోన్ల రంగంలో ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తల స్ఫూర్తి, ప్రస్తుత డ్రోన్ ప్రదర్శన తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులు, యువ ఇంజనీర్లతో తన సంభాషణ, చర్చల గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. డ్రోన్ల రంగంలో ఎనలేని శక్తి, ఉత్సాహం స్పష్టంగా కనిపిస్తున్నాయని, ఈ దిశగా భారత్ బలాన్ని, అగ్రస్థానానికి దూసుకెళాలనే తపనను ఇవి సూచిస్తున్నాయని చెప్పారు. "ఉపాధి కల్పనలో విస్తృత అవకాశాలను సృష్టించగల ప్రధాన రంగంగా ఇది ఎదుగుతుంది" అని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

సరిగ్గా ఎనిమిదేళ్ల కిందటి నవ్యారంభాన్ని ప్రధానమంత్రి గుర్తు చేసుకుంటూ- "ఇప్పటికి 8 ఏళ్ల కిందట మేం 'కనిష్ఠ ప్రభుత్వం-గరిష్ఠ పాలన' మార్గంలో సుపరిపాలన సంబంధిత కొత్త మంత్రాల అమలుకు శ్రీకారం చుట్టాం. అలాగే జీవన సౌలభ్యం, వాణిజ్య సౌలభ్యం కల్పనను మా ప్రాథమ్యాలుగా మార్చుకున్నాం. 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మార్గంలో ముందడుగు వేస్తూ దేశపౌరులు ప్రతి ఒక్కరికీ సదుపాయాల కల్పనతోపాటు సంక్షేమ పథకాలను దరిజేర్చాం" అన్నారు.

గత ప్రభుత్వాల హయాంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమస్యల్లో భాగంగా పరిగణిస్తూ దాన్ని పేదల వ్యతిరేకిగా చిత్రించే ప్రయత్నాలు జరిగాయని ప్రధాని గుర్తుచేశారు. దీనివల్లనే 2014కు ముందు పాలనలో సాంకేతికత వినియోగంపై ఉదాసీన వాతావరణం నెలకొన్నదని వివరించారు. ఆ మేరకు పరిపాలన భావనలో సాంకేతిక విజ్ఞానం భాగం కాలేకపోయిందని చెప్పారు. ఫలితంగా పేదలు, అణగారిన వర్గాలు, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చిందని తెలిపారు. మరోవైపు ప్రాథమిక సౌకర్యాల కోసం కూడా నానా అవస్థలూ పడాల్సి వచ్చేదని, దీంతో అవి అందవేమోననే నిరాశ, భయం జనంలో అలముకున్నాయని పేర్కొన్నారు. సంక్లిష్టమైన విధానాలను కూడా గుర్తుచేసుకున్నాడు. కాలంతోపాటు మనమూ మారితేనే ప్రగతి సాధించగలమని ఆయన స్పష్టం చేశారు. నేడు సంతృప్తత సాధనపై మరింతగా దృష్టి నిలిపి, మారుమూల ప్రజలకూ సేవా ప్రదానంపై భరోసా ఇవ్వడంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో తోడ్పడిందని చెప్పారు. ఇదే వేగంతో ముందుకు సాగితే మనం అంత్యోదయ లక్ష్యాన్ని అందుకోగలమని స్పష్టం చేశారు. దీంతోపాటు జన్‌ధన్, ఆధార్, మొబైల్ (జామ్) త్రయం వినియోగం ద్వారా పేదలు తమ హక్కులు పొందేలా చేయగలమని తనకు తెలుసునని చెప్పారు. ఈ మేరకు గత 8 సంవత్సరాల అనుభవం తన ఈ నమ్మకాన్ని మరింత సుస్థిరం చేసిందని ప్రధానమంత్రి అన్నారు. "దేశానికి సరికొత్త బలం? వేగం... విస్తృతి ఇవ్వడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మేము కీలక సాధనంగా మార్చాం" అని శ్రీ మోదీ నొక్కిచెప్పారు.

దేశీయంగా రూపొందించిన పటిష్ఠ 'యూపీఐ' చట్రం తోడ్పాటుతో నేడు లక్షల కోట్ల రూపాయలు పేదల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ అవుతున్నాయని ప్రధానమంత్రి గుర్తుచేశారు. అలాగే మహిళలు, రైతులు, విద్యార్థులు నేడు ప్రభుత్వం నుంచి నేరుగా సహాయం పొందుతున్నారని తెలిపారు. డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం ఎంతటి పెను విప్లవానికి బాటలు వేస్తుందో చెప్పడానికి 'పీఎం-స్వామిత్వ యోజన'ను ఒక ఉదాహరణగా ప్రధానమంత్రి ఉటంకించారు. ఈ పథకం కింద తొలిసారి దేశవ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ప్రతి ఆస్తినీ 'డిజిటల్ మ్యాపింగ్' చేసి ప్రజలకు డిజిటల్ ఆస్తి కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. "డ్రోన్ సాంకేతికతను ప్రోత్సహించడం అనేది సుపరిపాలన, జీవన సౌలభ్యం దిశగా మా నిబద్ధతను ముందుకు తీసుకెళ్లే మరొక మాధ్యమం. ఈ మేరకు సామాన్య ప్రజానీకం జీవితాల్లో భాగం కాగల అత్యాధునిక ఉపకరణాన్ని డ్రోన్ రూపంలో మనం పొందాం" అని ఆయన చెప్పారు.

జులై 17, 18న మహంకాళి జాతర.. మూల విరాట్ మార్పు ఆలోచన లేదు

హైదరాబాద్, మే 27: మహంకాళి అమ్మవారి విగ్రహం తప్పిస్తున్నారనే ప్రచారం అవాస్తవమని, అమ్మవారి విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జులై 17, 18 తేదీల్లో ఘనంగా మహంకాళి జాతర ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. సికింద్రాబాద్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పర్యటించారు. ఎంజీ రోడ్డులో గాంధీ విగ్రహం వద్ద అభివృద్ధి పనులను పరిశీంచారు. అనంతరం ఉజ్జయిని ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఆలయంలో మూల విరాట్ మార్పు ఆలోచన లేదని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసేవారిని అమ్మవారే చూసుకుంటారని వెల్లడించారు.

కొందరు కావాలనే ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంజీ రోడ్డులో గాంధీ విగ్రహం తొలగింపు ప్రచారం అవాస్తవమని కొట్టిపారేశారు. విగ్రహం తొలగిస్తున్నారంటూ ప్రతిపక్షాలు రోడ్లెక్కడం విడ్డూరంగా ఉందని చెప్పారు. గాంధీ విగ్రహ పరిసర ప్రాంతాల్లో సుందరీకరణ చేస్తున్నామన్నారు.

చరిత్రలో నేటినిజం

త్వరలో క్యాన్సర్ - కిల్లింగ్ డ్రగ్ రానుందా?.!

శరీరంలోని ఏభాగంలోనైన అపరిమిత, నియంత్రణ లేని కణ విభజనతో గడ్డలు/కణితి (ట్యూమర్స్) ఏర్పడి శరీరంలోని ఆరోగ్యకర కణజాలాన్ని నాశనం చేయడాన్ని క్యాన్సర్‌గా గుర్తిస్తారు. ట్యూమర్ ఏర్పడిన అవయవాన్ని బట్టి రొమ్ము, నోరు, క్లోమం, ఎముకలు, గొంతు, పేగులు, మెదడు, రక్తం లాంటి అనేక రకాలైనా క్యాన్సర్లు వస్తాయని మనకు తెలుసు. క్యాన్సర్ వ్యాధి ముదిరితే మరణమే శరణ్యం. తొలి దశలో గుర్తించి సరైన చికిత్స పొందితే కొంత వరకు నయం చేయవచ్చు. ప్రతి పది మంది భారతీయుల్లో ఒక్కరికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. ప్రతి ఏట భారత్‌లో 13 లక్షల మంది క్యాన్సర్ వ్యాధి బారినపడుతున్నారు. క్రియాశీలత కొరవడిన జీవనశైలి, పట్టణ కాలుష్యం, స్థూలకాయం, పొగాకు ఉత్పత్తుల దురలవాటు, ఆల్కహాల్ సేవించడం లాంటి కారణాలతో క్యాన్సర్ వ్యాధి సోకవచ్చు. రానున్న ఐదు ఏళ్లలో 12 శాతం క్యాన్సర్ రోగులు పెరగవచ్చని అంచనా. రొమ్ము, నోరు, గర్భాశయ క్యాన్సర్ రోగులు భారత్‌లో అధికంగా ఉన్నారు. ప్రతి పది క్యాన్సర్ కేసుల్లో కనీసం ఒక్కటైనా రొమ్ము క్యాన్సర్ కేసు ఉంటుంది. అన్ని రకాల క్యాన్సర్లలోకి పొగాకు సంబంధ క్యాన్సర్లు 27 శాతం ఉన్నట్లు తేలింది. ఇలాంటి ప్రాణాపాయ క్యాన్సర్ రోగులకు సరైన చికిత్స లేదు, ముదిరితే మరణం తప్పదనే అభిప్రాయంలో ఉన్న సమాజానికి త్వరలో క్యాన్సర్ వ్యాధికి ఔషధం రానుందన్న వార్త సంతోషాన్ని కలిగిస్తున్నది.

క్యాన్సర్ చరిత్రలో తొలి ఔషధం:

ప్రపంచ వైద్య చరిత్రలో తొలిసారిగా 'క్యాన్సర్‌ను అంతం చేసే ఔషధం' క్రియాశీలతకు సంబంధించిన ప్రయోగాలు మానవ పరీక్షలలో ఆశించిన క్యాన్సర్ ట్యూమర్(గడ్డలు) వినాశన ఫలితాలను ప్రదర్శిస్తే, ఈ శుభవార్త సకల మానవాళికి, ముఖ్యంగా క్యాన్సర్ రోగులకు అనంత ఉపశమనాన్ని కలిగిస్తుందనటంలో అతిశయోక్తి లేదు. క్యాన్సర్ కణజాలాన్ని నాశనం చేయడానికి కొత్తగా రూపొందించిన ఈ ఔషధాన్ని 'సియఫ్33-హెచ్‌యన్‌ఐయస్'గా నామకరణం చేశారు. ఈ నూతన 'జెనెటికల్లీ ఇంజనీర్డ్ వైరస్' ఔషధాన్ని 'వ్యాక్సీనియా' అనబడే మరో పేరుతో కూడా పిలుస్తున్నాం. వ్యాక్సీనియా ఔషధ ప్రయోగంతో క్యాన్సర్ కణజాలం, ట్యూమర్లను నశింపజేయవచ్చని తేలింది. సియఫ్33-హెచ్‌యన్‌ఐయస్ ఔషధం జన్యుపరంగా రూపాంతరం చెందిన 'ఆంకోలైటిక్ వైరస్' క్యాన్సర్ కారక కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, ఆరోగ్యకర కణాలకు నష్టం కలిగించకుండా, రోగకారక కణాలను నాశనం చేస్తూ వ్యాధి చికిత్సలో ఉపయోగపడుతుందని ఆశిస్తున్నారు. అమెరికాలో రూపొందించిన 'సియఫ్33-హెచ్‌యన్‌ఐయస్' ఔషధం 'కిమేరిక్ వ్యాక్సీనియా పోక్స్‌వైరస్'గా వర్గీకరించబడింది. ఈ నూతన ఆంకోలైటిక్ వైరస్ క్యాన్సర్ కణాలను నాశనం చేస్తూనే 'క్రోయాన్గసర్' కణజాలం పట్ల రోగ నిరోధకశక్తిని కూడా అదనంగా పెంపొందిస్తున్నదని తేలింది.

ఔషధ పని తీరు:

సియఫ్33-హెచ్‌యన్‌ఐయస్ అనబడే 'మాడిఫైడ్ పోక్స్ వైరస్' క్యాన్సర్ కణాల్లోకి ప్రవేశించి మరికొన్ని కణాలుగా విభజించబడి, కణం పగిలి వేల నూతన వైరస్ కణాలను ఉత్పత్తి చేస్తూ, ఈ కొత్తగా ఏర్పడిన వైరస్ కణాలు ఆంటిజెన్స్‌గా పని చేస్తూ, సమీప క్యాన్సర్ కణాలపై సానుకూల దాడి చేస్తాయి. జంతువులపై సత్ఫలితాలను ఇచ్చిన సియఫ్33-హెచ్‌యన్‌ఐయస్ ఔషధం నేడు మానవ శరీరంలో ప్రయోగాలు చేయగల స్థితికి దారి తీసింది. 'యుయస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్' నుండి 2021 డిసెంబర్‌లోనే అనుమతులు పొందిన వ్యాక్సీనియా వైరస్ ఔషధం అమెరికా-ఆస్ట్రేలియా శాస్త్రజ్ఞుల సమన్వయంతో అభివృద్ధి చేయబడింది.

ఎన్నటికి అందుబాటులోకి వస్తుంది:

మానవ ప్రయోగాల తొలిదశలో మాత్రమే ఉన్న ఈ ఔషధం క్రియాశీలత క్లినికల్ పరీక్షల్లో (క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో) సఫలం అయితే రానున్న రెండు ఏండ్లలో క్యాన్సర్ ఔషధం వాడటానికి మార్కెట్లోకి అందుబాటులోకి వస్తుందని ఆంకాలజిస్ట్స్ అంటున్నారు. తొలి ప్రయత్నంగా 100 మంది క్యాన్సర్ రోగులపై ఈ ఔషధాన్ని ప్రయోగించి, తరువాత దశలో మరో రెండు ప్రామాణిక చికిత్స విధానాలను కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ ప్రయోగాలు సత్ఫలితాలను ఇచ్చిన యెడల నానున్న రెండేళ్ల తరువాత ఈ ఔషధం అందరికీ అందుబాటులోకి వస్తుందని గమనించాలి. ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో సియఫ్33 ఆశించిన ఫలితాలు ఇవ్వడంతో నేడు మానవ ప్రయోగ దశకు చేరుకోవడం ముదావహం. మానవ శరీరంలో ఔషధం క్రియాశీలంగా పని చేస్తూ, ఎలాంటి దుష్ప్రభావాలను కలిగించని యెడల, ఈ సియఫ్33 వైరస్‌ను 'ఫెంబ్రోలిజుమాబ్' వైరస్‌తో జత కలిపి క్రియాశీలతను పరీక్షిస్తారు.

హెచ్‌యస్‌ఐయస్ వైరస్:

'హ్యూమన్ సోడియం ఐయెడైడ్ సింపోర్టర్ (హెచ్‌యస్‌ఐయస్)' అనబడే ప్రోటీన్‌ను ఉత్పత్తి చేసే సియఫ్33 వైరస్ యొక్క ఇమేజ్, మానిటర్, రిప్లికేషన్‌ను పరిశీలించడం జరుగుతుంది. ఈ ప్రయోగాల్లో తదుపరి దశలో రేడియోధార్మిక ఐయోడిన్‌ను ఉపయోగించి రొమ్ము క్యాన్సర్ కణాల్ని నాశనం చేయగల సామర్థ్యాన్ని గమనిస్తూ, ఔషధ పనితనాన్ని నిర్ధారణ చేస్తారు.

ఈ ప్రయోగాలు సఫలం అయితే ప్రపంచ మానవాళికి క్యాన్సర్ ఔషధం దొరికినట్లు అవుతుంది. అతి ప్రమాదకర క్యాన్సర్ వ్యాధిని నియంత్రించగల, నయం చేయగల ఔషధం తొందరగా అందుబాటులోకి రావాలని కోరుకుందాం. క్యాన్సర్ నివారణకు చక్కటి జీవనశైలిని అలవర్చుకుందాం. దిక్కుతోచక మరణం అంచున నిలబడిన క్యాన్సర్ రోగులకు కొత్త వ్యాక్సీన్ మందు 'వ్యాక్సీనియా' ప్రాణాలు పోసే దివ్య ఔషధంగా ప్రజల ప్రాణాలు నిలుపుతుందనే ఆశాభావంతో శాస్త్రజ్ఞులకు అభినందనలు తెలియజేద్దాం, క్యాన్సర్ లేని లోకాన్ని నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్షలకు ఏర్పాట్లు....!

మెదక్,మే 26 (నేటి నిజం ప్రతినిధి) తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 31 నుండి జూన్ 18 వరకు నిర్వహించే పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో పనిచేయవలసినదిగా అదనపు కలక్టర్ రమేష్ అధికారులకు సూచించారు. ఓపెన్ స్కూల్ లో చదువుకున్న విద్యార్థుల కోసం నిర్వహించనున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మే 31 నుండి జూన్ 16 వరకు ఉదయం 8. 30 నుండి 11.30 గంటల వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు 553 మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఇందుకోసం మెదక్ లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, నరపూర్ లోని బాలుర జెడ్.పి .హెచ్.ఎస్. పాఠశాల, తూప్రాన్ లోని బాలికల జెడ్.పి .హెచ్ .ఎస్.పాఠశాలను కేంద్రాలుగా ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా ఈ నెల 31 నుండి జూన్ 16 వరకు ఉదయం 8. 30 గంటల నుండి 11. 30 గంటల వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు 670 మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఇందుకోసం మెదక్లోని ప్రభుత్వ బాలికల ఆపాఠశాలలో ఏ, బి కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే నర్సాపూర్ లోఐ బాలికల జూనియర్ కళాశాల, తూప్రాన్ లోని బాలుర జెడ్.పి .హెచ్.ఎస్. పాఠశాలను కేంద్రాలుగా ఏర్పాటు చేశామని వివరించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ఇటీవలనే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుకున్నామని, పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహిస్తున్నామని, అదేమాదిరి ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పబ్లిక్ పరీక్షలకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

పరీక్ష పేపర్లను భద్రపరచుటకు, పరీక్ష అనంతరం పేపర్లను సంగారెడ్డికి తరలించుటకు 6 పోలీస్ స్టేషన్లను, 6 పోస్టాఫీసులను గుర్తించి పోలిసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించుటకు వన్ ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాన్ని, ఏడూ పరీక్షా కేంద్రాలకు 7 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. కాగా విద్యార్థులు పరీక్షా కేంద్రానికి 5 నిముషాల ఆలస్యానికి మించి అనుమతి లేదని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ కు అనుమతి లేదని రమేష్ స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి నీటి సదుపాయం, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, సమయానుకూలంగా బస్సులు నడపాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో 144 సెక్షన్ అమలుతో పాటు జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించేలా చూడాలని తహసీల్దార్లకు సూచించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ రామేశ్వర్ ప్రసాద్, జిల్లా విద్యా శాఖాధికారి రమేష్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి..!

-అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సంగారెడ్డి, మే 27 (నేటి నిజం ప్రతినిధి) ఈ నెల 31 నుండి ప్రారంభం కానున్న ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ లో సంబంధిత అధికారులతో ఈనెల 31 నుండి జూన్ 18 వరకు జరుగనున్న ఓపెన్ స్కూల్ పదవతరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణపై ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 31 నుండి జూన్ 18 వరకు నిర్వహించే ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు 11 కేంద్రాలను, ఇంటర్మీడియట్ కు 11 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 8:30 గంటల నుండి 11:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలకు 2,142 మంది అభ్యర్థులు, ఇంటర్మీడియట్ కు 2,744 మంది హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

పరీక్ష పేపర్లను భద్రపరచుటకు 6 స్టోరేజి పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించుటకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాన్ని, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ కు అనుమతి లేదని, ఇన్విజిలేటర్ లకు కూడా సెల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణ లో స్ట్రిక్ట్ గా వ్యవహరించాలని సూచించారు.

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి నీటి సదుపాయం, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, సమయానుకూలంగా బస్సులు నడపాలని ఆయా అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలుఉంటుందని, జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని సూచించారు.

ఆయా శాఖలు సమన్వయ సహకారాలతో ఓపెన్ స్కూల్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రాజేష్, వైద్య, పోస్టల్, పోలీస్, రవాణా, ఆర్టీసీ, విద్యుత్ శాఖల అధికారులు, ఓపెన్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ వెంకట స్వామి, లిం బాజీ, విశ్వనాథన్ గుప్తా, డి ఆర్ డి సి అధికారులు శ్రవణ్ కుమార్, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు సమీక్షల పరిణామాలను చర్చించడానికి, ముందస్తుగా రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయడానికి ఇ-కామర్స్ సంస్థలు

న్యూఢిల్లీ, మే 27:ఆన్‌లైన్ సేవలు లేదా ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి వినియోగదారులను తప్పుదారి పట్టించే ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లపై నకిలీ సమీక్షల పరిమాణాన్ని అంచనా వేయడానికి, ముందస్తు రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయడానికి, అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆస్కి)తో కలిసి వినియోగదారుల వ్యవహారాల శాఖ (ఆనీఅం) శుక్రవారం, 27 మే, 2022న వివిధ వాటాదారులతో కలిసి వర్చువల్ సమావేశాన్ని నిర్వహించనుంది.

వినియోగదారులపై నకిలీ, తప్పుదారి పట్టించే సమీక్షల ప్రభావం, అటువంటి క్రమరాహిత్యాలను నివారించడానికి ఈ చర్చలు జరగనున్నాయి. దీనికి సంబంధించి, సెక్రటరీ వినియోగదారుల వ్యవహారాల శాఖ, శ్రీ రోహిత్ కుమార్ సింగ్ వాటాదారులకు లేఖలు రాశారు: ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, టాటా సన్స్, రిలయన్స్ రిటైల్ వంటి ఈ-కామర్స్ సంస్థలు, వినియోగదారుల ఫోరమ్‌లు, న్యాయ విశ్వవిద్యాలయాలు, లాయర్లు, ఫిక్కీ, సీఐఐ, వినియోగదారుల హక్కుల కార్యకర్తలు తదితరులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

లేఖతో పాటు, శ్రీ రోహిత్ కుమార్ సింగ్ 223 ప్రధాన వెబ్‌సైట్‌లలో ఆన్‌లైన్ వినియోగదారు సమీక్షలపై యూరోపియన్ యూనియన్ వ్యాప్తంగా స్క్రీనింగ్ ఫలితాలను చూపుతూ జనవరి 20, 2022 నాటి యూరోపియన్ కమిషన్ యొక్క ప్రెస్ రిలీజ్‌ను కూడా పంచుకున్నారు. స్క్రీనింగ్ ఫలితాలు కనీసం 55% వెబ్‌సైట్‌లు ఈయూ యొక్క అన్యాయమైన వాణిజ్య పద్ధతుల ఆదేశాన్ని ఉల్లంఘిస్తున్నాయని నొక్కి చెబుతున్నాయి. సమాచారం ఎంపిక చేసుకునేందుకు వినియోగదారులకు సరైన సమాచారాన్ని అందించడం అవసరం. ఇంకా, తనిఖీ చేసిన 223 వెబ్‌సైట్‌లలో 144లో, సమీక్షలు ప్రామాణికమైనవని నిర్ధారించడానికి వ్యాపారులు తగినంతగా పనిచేస్తున్నారని అధికారులు నిర్ధారించ లేకపోయారు. అనగా, సమీక్షించబడిన ఉత్పత్తి లేదా సేవను వాస్తవంగా ఉపయోగించిన వినియోగదారులు పోస్ట్ చేసారా లేదా అన్నది తెలియలేదు.

'పెరుగుతున్న ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ వినియోగంతో, వినియోగదారులు వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేయడానికి ఆన్‌లైన్‌లో ఎక్కువగా షాపింగ్ చేస్తున్నారు. ఉత్పత్తిని భౌతికంగా వీక్షించడానికి లేదా పరిశీలించడానికి ఎటువంటి అవకాశం లేకుండా వర్చువల్ షాపింగ్ అనుభవాన్ని ఇ-కామర్స్ కలిగి ఉన్నందున, వినియోగదారులు ఇప్పటికే వస్తువులు లేదా సేవను కొనుగోలు చేసిన వినియోగదారు యొక్క అభిప్రాయం మరియు అనుభవాన్ని చూడటానికి ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేసిన సమీక్షలపై ఎక్కువగా ఆధారపడతారు. తత్ఫలితంగా, నకిలీ, తప్పుదారి పట్టించే సమీక్షల కారణంగా, వినియోగదారుల రక్షణ చట్టం, 2019 ప్రకారం వినియోగదారుల హక్కు అయిన సమాచారం పొందే హక్కు ఉల్లంఘించబడింది.

'ఈ సమస్య ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే వ్యక్తులపై ప్రభావం చూపుతుంది. వినియోగదారుగా వారి హక్కులపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది కాబట్టి, దీనిని మరింత పరిశీలన మరియు వివరాలతో పరిశీలించడం చాలా ముఖ్యం' అని లేఖ పేర్కొంది.

క్రీడా ప్రాంగణాలు ఈ నెల 30 లోగా పూర్తి కావాలి..!

-హరితహారానికి మొక్కలు సిద్ధం చేయాలి.
-మన ఊరు- మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులు వేగవంతం చేయాలి.
-ప్రభుత్వ స్థలాల్లో రాత్రికి రాత్రి అక్రమంగా నిర్మాణాలు చేస్తే క్రిమినల్ కేసులు తప్పవు.
-పటాన్ చెరు మండలం లో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు.

సంగారెడ్డి, మే 27 (నేటి నిజం ప్రతినిధి)మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులకు ఆదేశించారు.

పటాన్చెరు మండలం ఇస్నాపూర్ ,ముత్తంగి ,నందిగామ,కర్ద నూరు గ్రామాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను గురువారం నాడు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.

పటన్ చేరు మండలం, ఇస్నాపూర్ గ్రామంలో నర్సరీని ఆయన పరిశీలించారు. మొక్కల ఎదుగుదల ,అందుబాటులో ఉన్న మొక్కలు తదితర వివరాలను ఆరా తీశారు. 8వ విడత హరితహారం కార్యక్రమానికి మొక్కలు సిద్ధం చేయాలని, అవసరమైన మొక్కలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో కు, పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించారు.

అనంతరం ముత్తంగి గ్రామంలోని డంప్ యార్డుని తనిఖీ చేసి, తడి , పొడి చెత్తను పరిశీలించారు. గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలని , కంపోస్ట్ ఎరువు తయారీ పై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి కి,మండల పంచాయతీ అధికారికి సూచించారు.మన ఊరు- మన బడి కార్యక్రమం లో భాగంగా నందిగామ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు.పనులు వేగవం తంగా పూర్తి చేయాలని , పాఠశాలల పునః ప్రారంభం నాటికి అన్ని వసతులతో సిద్ధం కావాలన్నారు. పనులు నాణ్యతగా ఉండా లని , నాణ్యత విషయంలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. కర్ధనూర్ గ్రామంలో గ్రామీణ క్రీడా ప్రాంగణం స్థలాన్ని ఆయన పరిశీలించారు. పనులను త్వరగా ప్రారంభించడానికి సిద్ధం చేయాలని మండల పంచాయతీ అధికారికి, తాసిల్దార్కు, గ్రామ సర్పంచ్ కు ఆదేశించారు.అంతకుముందు పటాన్చెరు మండలం కర్ధనూర్ పాఠశాలలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసారు. పరీక్షల నిర్వహణ తీరును, గదులలో ఉన్న సదుపాయాలను ఆయన పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

సంగారెడ్డి మండలంలో జి. ఓ. 58 మరియు 59 క్రింద క్రమబద్ధీకరణ కు వచ్చిన దరఖాస్తులకు సంబంధించి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్ ప్రాంతంలో సంబంధిత జీవో కింద దరఖాస్తు చేసినట్లు గా ప్రభుత్వ భూమిలో అక్రమంగా షెడ్డు నిర్మించినట్లు గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అట్టి నిర్మాణాన్ని వెంటనే కూల్చి వేయాలని, అదేవిధంగా సంబంధి తునిపై క్రిమినల్ కేస్ బుక్ చేయాలని డిప్యూటీ తాసిల్దారుకు ఆదేశించారు.జీవో 58, 59 ని ఆసరా చేసుకొని క్రమబద్ధీకరణ కొరకు రాత్రికి రాత్రే ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా షెడ్లు , ఇండ్లు తయారుచేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అక్రమాలకు పాల్పడే వారిని సహించబోమని స్పష్టం చేశారు. జీవో ను ఆసరా చేసుకుని ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు,షెడ్లు వేయకుండా అడ్డుకట్ట వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట ఎంపీడీవో, తాసిల్దార్ ఎంపీవో, పంచాయతీ సెక్రెటరీ లు, ఆయా గ్రామ సర్పంచులు, తదితరులు ఉన్నారు.

దళితబంధు పథకం సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హైదరాబాద్, మే 27: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం సద్వినియోగం చేసుకొని అభివృద్ధిని సాధించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. దళిత బంధు ప్రాజెక్ట్ మొదటి విడతలో ఎంపికైన 18 మందికి కార్లు, ట్రాక్టర్లను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్‌గుప్త, ఎగ్గె మల్లేశం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొదటి విడతగా 100 మందికి అందజేస్తున్నామని తెలిపారు.

త్వరలో మిగతా వారికి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. వచ్చే బడ్జెట్‌లో నియోజకవర్గం పరిధిలో 1500 మందికి ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా దళితులు అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో హయత్‌నగర్ తాసీల్దార్ సుచరిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రవీణ్‌రెడ్డి, నోడల్ అధికారి రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలించిన అరవింద్ కుమార్ ఐఎఎస్

రంగారెడ్డి, మే 27: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ పరిధిలోని డంపింగ్ యార్డు,రోడ్లు,రాజీవ్ స్వగృహ,నర్సరీలను మున్సిపల్ కార్పొరేషన్ పురపాలక పరిపాలన పట్టానాబివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఐఎఎస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రగతిలో కార్పొరేషన్ పట్టణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సూచించారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ జ్యోతి రెడ్డి.ఎఈ మేనేజర్.ఆర్వో.శానిటేషన్ ఇన్స్పెక్టర్.తదితరులు పాల్గొన్నారు.

మెడల్‌లను అందుకున్న ఆర్‌పిఎఫ్ సిబ్బందిని సత్కరించనున్న శ్రీ అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, మే 27:ఆర్‌పిఎఫ్ ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ (అవార్డులు/ ?రపశంసాపత్రాలు ఇచ్చే కార్యక్రమం) ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో 27 మే 2022న ఘనంగా జరుగనుంది. కార్యక్రమం సందర్భంగా 2019, 2020, 2021 సంవత్సరాలలో గౌరవనీయ భారత రాష్ట్రపతి చేతులమీదగా రాష్ట్రపతి మెడల్, అత్యుత్తమ సేవలకు పోలీస్ మెడల్, విశేషమైన సేవలను అందించినందుకు రాష్ట్రపతి పోలీస్ మెడల్, రక్షా శ్రేణి మెడళ్ళను అందుకున్న ఆర్‌పిఎఫ్ సిబ్బందికి రైల్వేల మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ సత్కరిస్తారు. దేశానికి సేవలను అందిస్తూ రక్షణకు దోహదం చేసిన అర్హులైన ఆర్‌పిఎఫ్ దళానికి చెందిన సిబ్బందికి ఈ అవార్డులను ప్రకటిస్తారు. అవార్డులను పొందిన విజేతలు దళంలోని ఇతర సభ్యులు మరింత అంకితభావంతో పని చేయడానికి స్ఫూర్తిస్తారు.

కేవలం రైల్వే ఆస్తుల భద్రత మాత్రమే కాకుండా ప్రయాణీకులు, ప్రయాణీకులుండే ప్రాంత భద్రత బాధ్యతను దళాలకు అప్పగించారు. రైల్వేలతో ఏ విధంగా అయినా సంపర్కంలోకి వచ్చిన మహిళలు, పిల్లలు, రోగులు, వయోజనులు, దివ్యాంగులు, సంరక్షణ, భద్రత అవసరమైన ఇతరుల పట్లతో కరుణతో వ్యవహరించే శక్తిగా అది ఉద్భవించింది. రైల్వే ప్రయాణీకులకు సురక్షితమైన, భద్రమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు ఈ దళం ఇరవైనాలుగు గంటలూ పని చేస్తోంది.

రవాణా భద్రత, ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చర్యలు, మానవ అక్రమ రవాణా, స్మగ్లింగ్ సహా నేరాలపై పోరాటం, నేరాలను కనిపెట్టడంలో, శాంతి భద్రతల నిర్వహణలో పోలీసులకు, చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలకు తోడ్పాటునందించడం, జాతీయ, రాష్ట్ర ఎన్నికల సమయంలో బందోబస్తును అందించడం ద్వారా జాతీయ భద్రతా గ్రిడ్‌లో కీలకమైన వాటాదారుగా మారింది.

రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి

హైదరాబాద్, మే 27:: రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హేమలత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త పోరాటాలు నిర్వహిస్తామన్నారు. గురువారం సా యంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన సీఐటీయూ రాష్ట్ర సదస

మీద మబ్బులు..కింద కుప్పలతో రైతులు బిక్కుబిక్కుమంటున్నా మంత్రి గంగుల స్పందించవేం..

-మూడు రోజుల్లో ధాన్యం తరలించకుంటే ఆదిలాబాద్-కరీంనగర్ హైవే దిగ్బంధిస్తాం..

-రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం

-రచ్చబండ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి పిలుపు

కరీంనగర్ , మే 27:(నేటినిజం ప్రతినిధి): ఆకాశంలో మబ్బులు.. భూమిపై ధాన్యం కుప్పలతో ..రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బిక్కుబిక్కుమంటూ.. అరిగోస పడుతున్నా మంత్రి గంగుల కమలాకర్ మీడియాలో ఊకదంపుడు ప్రకటనలకే పరిమితమవుతున్నాడని, పౌర సరఫరాల శాఖ మంత్రి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం వరంగల్ రైతు డిక్లరేషన్ ను కరీంనగర్ నియోజకవర్గంలో నగునూర్, తీగల గుట్టపల్లి గ్రామాల్లో రైతు రచ్చబండ కార్యక్రమం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అరాచకాలు.. దోపిడీ..మితి మీరుతోందని..మరోవైపు పెట్రోల్.. డీజిల్.. వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి ప్రజల జీవన వ్యవస్థకే పెను ప్రమాదంగా మారిందన్నారు. ఈ దశలో మోదీ.. కేసీఆర్ ల దుర్మార్గపు.. పాలనపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమైందని వెల్లడించారు. కేసీఆర్ సర్కారు దళిత బంధు ఎన్నికలు అయ్యాక ఇస్తానని చెప్పి వారం రోజులు గడుస్తున్నా అమలు చేయకపోవడంపై సమర శంఖం పూరిస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు..57 సంవత్సరాలు దాటినా వారికి పెన్షన్లు ఇవ్వకపోవడం.. నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం.. నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. తెలంగాణ రైతాంగానికి భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన వరంగల్ డిక్లరేషన్ గ్రామ స్థాయికి చేర్చేందుకు చేపట్టిన రచ్చబండ కార్యక్రమంమన్నారు. రైతుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్టపరమైన అధికారాలతో రైతుకమిషన్, వ్యవసాయాన్ని పండుగ చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు. భూమి ఉన్న రైతులకు మరియు కౌలు రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15 వేలు,ఉపాధి హామీలో నమోదు చేసుకున్న భూమిలేని రైతుకూలీలకు ఏడాదికి రూ.12వేలు అందిస్తామని అన్నారు. రైతులపంటకు గిట్టుబాటుధర, ప్రతి గింజను కొంటామని చెప్పారు. భూమిలేని రైతులకు బీమా, ఉపాధిహామీకి వ్యవసాయాన్ని అనుబంధం చేస్తామని చెప్పారు.

ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని..కరీంనగర్ కార్పొరేషన్ లో శివారు విలీన గ్రామాల్లో ఉపాధిహామీ పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

రైతన్నకు అండగా... కాంగ్రెస్ ఉండగా. దేశానికి వెన్నెముక అయిన రైతన్నల అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యం..వ్యవసాయం దండగ అన్న పరిస్థితుల్లో రైతుల కోసం ప్రాజెక్టులు నిర్మించి, ఏక కాలంలో రుణమాఫీ, ఉచిత విద్యుత్ తో పాటు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరుతో రైతన్నలు రేక్కలు ముక్కలు చేసుకొని సాగు చేసుకున్న పంటలకు కనీసం మద్దతు ధర అందని పరిస్థితి ఉంది..ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రైతాంగానికి భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ 9 హామీలతో వరంగల్ డిక్లరేషన్ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు..రహ్మత్ హుస్సేన్, వైద్యుల అంజన్ కుమార్, చెర్ల పద్మ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, విక్టర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, దండి రవీందర్, దన్న సింగ్, దెవేజ్ర, జీడి రమేష్, జీలకర్ర రమేష్, సలీమొద్దిన్, మొసళ్ళ రాంరెడ్డి, కీర్తి కుమార్, శహింషా, శబనా మహమ్మద్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆ పదవి నుంచి తప్పుకుంటా : నారా లోకేశ్

అమరావతి, మే 27:ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రెండు భారీ కుంభకోణాలను మహానాడు తరువాత బయటపెడతానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. ఒంగోలులో జరుగుతున్న టీడీపీ మహానాడు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ నేతలకు దీర్ఘకాలం పదవుల విధానం రద్దు ప్రతిపాదన పెట్టానని అన్నారు. వరుసగా మూడుసార్లు ఎన్నికల్లో ఓడిన వారికి ఈసారి ఎన్నికల్లో టికెట్లు ఇవ్వరాదని విస్తృతంగా చర్చిస్తున్నామని తెలిపారు.

ఈ విధానాన్ని తనతోనే అమలు చేయాలని భావిస్తున్నానని వివరించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా మూడుసార్లు పనిచేశానని ఈసారి తప్పుకుని మరొకరికి అవకాశం కల్పిస్తానని చెప్పారు. రెండు సార్లు ఒకే పదవిలో ఉన్నవారికి విరామం ఇవ్వాలని అన్నారు. ఏపీలోని ముప్పై నియోజకవర్గంలో సరైన టీడీపీ అభ్యర్థులను నియమించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో చంద్రబాబు స్పష్టతతో ఉన్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

అమరావతి, మే 27: ఏపీలోని గుంటూరు జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. జిల్లాలోని పెదకాకాని వైజంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ద్విచక్రవాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో దంపతులు, కుమార్తె మృతి చెందగా కుమారుడికి గాయాలయ్యాయి.

మృతులు గోపీకృష్ణ(34), శిరీష(29), స్నేహృతి(5) చనిపోగా కుమారుడు లోహిత్ సాయికి గాయాలు అయ్యాయి. మృతులు విజయవాడ కస్తూరిబాయిపేట వాసులుగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత: గవర్నర్ తమిళిసై

హైదరాబాద్, మే 27:నిత్య జీవితంలో యోగా ఒక భాగంగా మారాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సూచించారు. నిత్యం యోగా చేయడం వల్ల యవ్వనంగా ఉంటారని.. అనేక శారీరక రుగ్మతల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఇస్లాం దేశాలు కూడా యోగాను ఆదరిస్తున్నాయని చెప్పారు. యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కౌంట్‌డౌన్ పేరుతో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో యోగా ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసైతోపాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సర్బానంద సోనోవాల్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, క్రికెటర్ మిథాలి రాజ్, సినీ నిర్మాత దిల్ రాజు, మా అధ్యక్షుడు మంచు విష్ణు పాల్గొన్నారు. ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా డే నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

వరి దిగుబడిలో పంజాబ్‌ను అధిగమించిన తెలంగాణ : మంత్రి జగదీష్ రెడ్డి

వాషింగ్టన్, మే 27: వరి దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం పంజాబ్‌ను మించి పోయిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. ఆ ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఆయన కొనియాడారు. అమెరికాలో పర్యటిస్తున్న మంత్రి వర్జీనియా రాష్ట్రం ఆల్డి నగరంలో ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐల మీట్‌గ్రీట్ నిర్వహించారు. సుమారు 300 మంది ఎన్ఆర్ఐలు ఇందులో పాల్గొన్నారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పై ఎన్ఆర్ఐలు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి జగదీష్ రెడ్డి సమాధానమిచ్చారు. ఎన్ఆర్ఐల డెవలప్‌మెంట్ ఫోరమ్ కు చెందిన బొజ్జ అమరేందర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. వరి దిగుబడిలో రాష్ట్రం పంజాబ్ ను మించిపోయిందన్నారు.

రైతు పండించిన పంటను కొనుగోలు చేయడంలో కేంద్రం చేతులు ఎత్తేస్తే సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో స్పందించి కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలుపరిచిన మిషన్ భగీరథతో ఫ్లోరోసిస్ రహిత రాష్ట్రంగా తెలంగాణ మారిందన్నారు. కేంద్రప్రభుత్వ రంగ సంస్థలతో సహా దేశ, విదేశీ సంస్థలు కితాబిచ్చాయన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో రాష్ట్రం యావత్ భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. అందుకు సీఎం కేసీఆర్ దార్శనికతకు అద్దం పడుతుందన్నారు. 24 గంటల నిరంతర విద్యుత్ నందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణా రికార్డులకెక్కిందన్నారు. అద్భుతమైన పాలనతో సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రగతి పై చర్చను నిర్వహించిన కార్యక్రమ నిర్వాహకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డని మంత్రి అభినందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నంద్యాల దయాకర్ రెడ్డి తో పాటు ఎన్ఆర్ఐలు శ్రీనివాస రెడ్డి, మనోహర్, కాల్వల విషు, పాదురు శ్రవణ్, అమరేందర్ బొజ్జ, సుధా కొండరాపు, బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో 100 పడకల దవాఖానను ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు

మెదక్, మే 27 (నేటి నిజం ప్రతినిధి) రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాలు 30 నుంచి 56 శాతం పెరిగాయి. కాన్పుల శాతం మరింత పెరగాలి. అందుకు ఆశాలు బాధ్యత తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మెదక్‌లో రూ. 17 కోట్లతో ఏర్పాటు చేసిన మాతా- శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం దళిత బంధు లబ్ధి దారులకు యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..మెదక్ పట్టణంలో 100 పడకల దవాఖానను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ దవాఖాన మొత్తం కాన్పుల కోసమే. చిన్నారుల కోసం మంచి వైద్యం అందుతుందన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి హాస్పిటల్ నిర్మాణం కోసం ఎంతో చొరవ చూపారని ఆయన పేర్కొన్నారు.

ఇందులో మెటర్నిటీ వార్డ్, లేబర్ రూం, ఆపరేషన్ థియేటర్, పీడియాట్రిక్ వార్డ్, పీఐసీయూ, ఎస్ఎన్‌సీయూ, ఆంటి నాటల్ వార్డ్, పోస్ట్ నాటల్ వార్డ్ వంటి సదుపాయాలు ఉన్నాయని మంత్రి వివరించారు. సీఎం కేసీఆర్ సర్కార్ దవాఖానల్లో సకల వసతులు కల్పిస్తున్నారు. ఇందులో ప్రసవాల సంఖ్య మరింతగా పెరిగేలా ఆశాలు బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు.

సాధారణ కాన్పుల కోసం కౌన్సిలింగ్ ఇవ్వాలి. రాబోయే రోజుల్లో సాధారణ ప్రసవాలకు వైద్య సిబ్బందికి ఇన్సెంటివ్ రు. 3,000 ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆశాల పరిధిలో కేసులు ఎక్కువైతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మంచి చేస్తే హైదరాబాద్ పిలిచి సన్మానం చేసినం. కొందరి వల్ల అందరికి చెడ్డ పేరు వస్తుందన్నారు. కరోనా సమయంలో ఎంతో కష్ట పడ్డారు. ఎంతో చేశారు. కానీ, ఎక్కడైనా చిన్న తప్పు జరిగితే అందరూ పని చేయనట్టు అవుతుందన్నారు. అందుకే ఆ ఒక్కరూ మారాలి.. లేకుంటే చర్యలు తప్పవన్నారు. ప్రతి నెల మూడో తారీఖున ఆశాలతో టెలి కాన్ఫరెన్స్ ఉంటుంది. అందరూ సిద్ధంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. ఎవరు పని చేయకున్నా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. దళిత బంధు ఒక ఉద్యమం. మెదక్‌లో వంద మంది లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ హేమలత, జిల్లా కలెక్టర్ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రధానమంత్రి గుజరాత్ పర్యటన

న్యూఢిల్లీ, మే 27:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022 మే 28వ తేదీన గుజరాత్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఉదయం 10 గంటలకు రాజ్‌కోట్ పరిధిలోని అట్కోట్‌లో కొత్తగా నిర్మించిన 'మాతుశ్రీ కె.డి.పి. మల్టి స్పెషాలిటీ హాస్పిటల్'ను సందర్శించి? అక్కడి నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు గాంధీనగర్‌లోని మహాత్మా మందిరంలో 'సహకారంతోనే సౌభాగ్యం'పై నిర్వహించే సదస్సులో వివిధ సహకార సంస్థల నాయకులను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. అంతేకాకుండా 'ఇఫ్కో' సంస్థ కాలోల్‌లో నిర్మించిన సూక్ష్మ (ద్రవ) యూరియా ప్లాంటును ఆయన ప్రారంభిస్తారు.

గాంధీనగర్‌లో ప్రధాని కార్యక్రమం

సహకార రంగంలో యావద్భారతానికీ ఆదర్శప్రాయంగా నిలిచిన రాష్ట్రం గుజరాత్.

ఈ రాష్ట్రంలో 84,000కుపైగా సహకార సంఘాలున్నాయి. వీటిలో దాదాపు 231 లక్షల మంది సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో సహకార ఉద్యమాన్ని ఇంకా బలోపేతం చేసే దిశగా మరో ముందడుగు పడింది. ఈ మేరకు గాంధీనగర్‌లోని మహాత్మా మందిరంలో 'సహకారంతోనే సౌభాగ్యం' ఇతివృత్తంగా వివిధ సహకార సంస్థల భాగస్వామ్యంతో సదస్సు నిర్వహిస్తున్నారు. అనేక సహకార సంస్థల నుంచి 7,000 మందికిపైగా ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

మరోవైపు రైతులు పంటల సాగులో ఉత్పాదకతను మరింత పెంచుకుని, ఆదాయాన్ని రెట్టింపు చేసుకునే దిశగా 'ఇఫ్కో' సంస్థ కాలోల్‌లో రూ.175 కోట్లతో నిర్మించిన సూక్ష్మ (ద్రవ) యూరియా ప్లాంటును ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఇలా సూక్ష్మ యూరియా వాడకంతో పంట దిగుబడి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక 'నానో ఫర్టిలైజర్ ప్లాంట్'ను ఇఫ్కో ఏర్పాటు చేసింది. ఇక్కడ 500 మిల్లీలీటర్ల పరిమాణంతో 1.5 లక్షల సీసాల నానో యూరియా ఉత్పత్తవుతుంది.

అట్కోట్‌లో ప్రధానమంత్రి

ప్రధానమంత్రి సందర్శించనున్న 'మాతుశ్రీ కె.డి.పి. మల్టి స్పెషాలిటీ హాస్పిటల్'ను శ్రీ పటేల్ సేవా సమాజ్ నిర్వహిస్తోంది. ఈ ప్రాంతంలోని ప్రజలకు అంతర్జాతీయ స్థాయి ఆరోగ్య రక్షణ సదుపాయాలతోపాటు అత్యాధునిక వైద్య పరికరాలు కూడా ఈ ఆస్పత్రిలో అందుబాటులో ఉంటాయి. ఈ ఆస్పత్రిని సందర్శించిన తర్వాత ఇక్కడ జరిగే బహిరంగ సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తారు.

మంకీపాక్స్‌పై ఆందోళన అవసరం లేదు : ఐసీఎంఆర్

న్యూఢిల్లీ, మే 27: భారత్‌లో మంకీపాక్స్ వైరస్ కేసు ఇంతవరకూ వెలుగుచూడలేదని, ఈ వ్యాధి గురించి భయపడాల్సిన అవసరం లేదని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) శుక్రవారం స్పష్టం చేసింది. అమెరికా, యూరప్‌లో మంకీపాక్స్ వైరస్ కేసులు బయటపడుతున్నాయని, భారత్‌లో ఇప్పటివరకూ వైరస్ కేసులు వెలుగుచూడలేదని ప్రభుత్వం ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోందని ఐసీఎంఆర్ శాస్త్రవేత్త డాక్టర్ అపర్ణ ముఖర్జీ స్పష్టం చేశారు.

మంకీపాక్స్ సోకితే తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, ఇతర లక్షణాలు ఉంటాయని, ఒంటిపై దద్దుర్లు రెండు మూడు రోజుల తర్వాత కనిపిస్తాయని పేర్కొన్నారు. రోగితో దగ్గరగా ఉన్నవారికే ఈ వ్యాధి ప్రబలుతుందని చెప్పారు. మంకీపాక్స్ కేసులు వెలుగుచూస్తున్న దేశాలకు వెళ్లి వచ్చిన వారికి ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వారు పరీక్ష చేయించుకోవాలని సూచించారు. మంకీపాక్స్‌పై మనం భయపడాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు.

ఇక మంకీపాక్స్ వైరస్ 20 దేశాలకు వ్యాపించిందని, 200 కేసులు ఇప్పటివరకూ నిర్ధారణ అయ్యాయని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. ముందుగా మే 7న బ్రిటన్‌లో తొలి మంకీపాక్స్ కేసు నమోదవగా ఇటీవల ఉత్తర అమెరికా, యూరప్‌ల్లోనూ వైరస్ విస్తరించింది. ఈ వైరస్ పశ్చిమ ఆఫ్రికా స్ట్రెయిన్‌కు చెందినదని, ఈ వైరస్ బారినపడిన రోగులు కొన్ని వారాల్లోనే కోలుకుంటారని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఈ వైరస్ బారినపడి ఇంతవరకూ ఎవరూ ప్రాణాలు కోల్పోయినట్టు వెల్లడికాలేదు.

కేసీఆర్ కుటుంబం వల్లే బీసీలు సగర్వంగా జీవిస్తున్నారు :గంగుల కమలాకర్

హైదరాబాద్, మే 27: తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెడుతున్న అనేక పథకాల వల్లనే బీసీలు సగర్వంగా జీవిస్తున్నారని బిసి,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబంపై ప్రధాన మంత్రి మోదీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఈ మేరకు శుక్రవారం టీఆర్ఎస్ ఎల్పీలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం ఉద్యమంలో ఉన్న కుటుంబమని అన్నారు.

కేసీఆర్ కుటుంబం వల్లే బీసీలు తెలంగాణలో సగర్వంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. 19 బీసీ గురుకులాల నుండి 281కి పెంచి 1,50,000 మంది బీసీ బిడ్డల్ని చదువిపిస్తున్న ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. 52 ఇంచుల ప్రదాని చాతి ఎందుకు బీసీలను పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. బీసీ మంత్రిత్వశాఖ, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు, బీసీ జనగణన ఎందుకు చేయడం లేదన్నారు. హైదరాబాద్ కు వచ్చిన ప్రతిసారి విమర్శించడం తప్ప ప్రధాని తెలంగాణకు ఇచ్చింది ఏమీలేదన్నారు. మా మౌనాన్ని అసమర్థతగా భావించవద్దని హితవు చెప్పారు.

నానక్‌రాంగూడలో జెడ్ఎఫ్ సంస్థ కొత్త మొబిలిటీ కేంద్రం ఏర్పాటు

హైదరాబాద్, మే 27:జర్మనీకి చెందిన జెడ్ఎఫ్ సంస్థ హైదరాబాద్‌లో విస్తరణ ప్రణాళికలు ప్రకటించింది. ఈ మేరకు దావోస్ వేదికగా రాష్ట్ర మంత్రి కేటీఆర్‌తో ఆ సంస్థ ప్రతినిధులు సమావేశమై విస్తరణ ప్రణాళికలపై చర్చించారు. 3 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తూ విస్తరణ ప్రణాళికలను చేపట్టనుంది. నానక్‌రాంగూడలో కొత్త మొబిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ మొబిలిటీ కేంద్రాన్ని జూన్ 1వ తేదీన ప్రారంభించనున్నారు. ప్రపంచంలో 100 ఏరియాల్లో, 18 మేజర్ డెవలప్‌మెంట్ సెంటర్లలో తమ కార్యకలాపాలను జెడ్ఎఫ్ సంస్థ కొనసాగిస్తోంది. జెడ్ఎఫ్ సంస్థకు కేటీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మూఢ విశ్వాసాలకు ప్రతీక బీజేపీ-ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఫైర్

హైదరాబాద్, మే 27: ప్రధాని మోదీపై ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ దేశానికి పట్టిన శని ప్రధాని మోదీ అని విమర్శించారు. ఆయన ఏ ఊరికి వెళ్తే ఆ వేషం వేస్తారని ఎద్దేవా చేశారు. వారసత్వ రాజకీయాలకు అడ్డా బీజేపీ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీలోని టీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బాల్కన్ సుమన్‌తో కలిసి జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ కుటుంబం తెలంగాణకు రక్షణగా పనిచేస్తున్నదని చెప్పారు. ఐటీఐఆర్‌ను రద్దు చేసిన మీరు తెలంగాణను ఐటీ హబ్‌గా మారుస్తారా అని ప్రశ్నించారు.

ప్రధాని వస్తే స్వాగతం చెప్పలేని స్థితిని మీరే తెచ్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేశారని మీకు వెల్కమ్ చెప్పాలా అని నిలదీశారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా మోదీకి స్వాగతం పలకడం లేదన్నారు. మూఢ విశ్వాసాలకు ప్రతీక బీజేపీ అని, రానున్న రోజుల్లో ఆ పార్టీ జీరోగా మారుతుందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా బీజేపీ రౌడీయిజం కొనసాగుతున్నదని ఆరోపించారు.

బీజేపీని తరమికొట్టాలి: ఎమ్మెల్యే చందర్

తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మోదీ వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సీఎం కేసీఆర్‌పై మోదీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తెలంగాణ ఏం చేశామో చెప్పలేని దుస్థితిలో మోదీ ఉన్నారని విమర్శించారు. మోదీ పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ నుంచి బీజేపీని తరమికొట్టాలన్నారు.

కేంద్రం నిర్ణయంతో రైతులకు 80వేల కోట్లు నష్టం

హైదరాబాద్, మే 27: వ్యక్తులు, కుటుంబాల మాదిరిగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉన్నదని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ అన్నారు. ఇండియన్ బ్యాంక్స్ రిటైరీస్ అసోసియేషన్(ఏపీ, తెలంగాణ) ద్వైవార్షిక సమావేశం గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

గోధుమల ఎగుమతిని నిషేదిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతులు రూ.80వేల కోట్లు నష్టపోయారని తెలిపారు. యూపీఐ ద్వారా బ్యాంకులకు సంబంధం లేకుండానే లావాదేవీలు జరుగుతున్నాయని, ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆల్ ఇండియా బ్యాంక్ రిటైరీస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఎం.దేశ్‌పాండే మాట్లాడుతూ పెన్షన్ అప్‌డేట్ త్వరలో అమలులోకి వస్తుందన్నారు. ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ కేఏస్ సుధాకర్ రావు, తెలంగాణ బ్యాంక్ రిటైరీస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఎ.రాజేంద్ర ప్రసాద్, ఆర్.లక్ష్మణ్ రావు, ఎల్లారావు వీరారెడ్డి, మస్తాన్, ముళ్ల పూడి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వైద్యసాయం అందుతుంటే కండ్లుండీ చూడలేని కాంగ్రెస్-మంత్రి హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, మే 27: రాష్ట్రంలో పౌరుల ఆరోగ్య సూచిక హెల్త్ ప్రొఫైల్‌ను రూపొందిస్తున్నామని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి టి. హరీశ్ రావు తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్ల, ములుగు జిల్లాల్లో ఇందుకు సంబంధించి వివరాల సేకరణ జరుగుతున్నదని, త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్నట్టు చెప్పారు. గురువారం అమీర్‌పేట్‌లోని 50 పడకల ఆస్పత్రిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి సందర్శించారు. అనంతరం మంత్రి హరీశ్ రావు విలేకరులతో మాట్లాడుతూ.. ఏడేండ్ల తెలంగాణలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు, సిబ్బంది పెరగడంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. గత పాలకుల 70 ఏండ్ల పాలనలో తెలంగాణలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 17 వేలు పడకలు మాత్రమే ఉన్నాయన్నారు. స్వరాష్ట్రంలోని ఏడేండ్ల కాలంలో ఆ సంఖ్యను 27 వేలకు పెంచామని తెలిపారు. గతంలో ఐసీయూ పడకల సంఖ్య 200 ఉంటే, నేడు ఆ సంఖ్య 6 వేలకు చేరిందని, డయాలిసిస్ యూనిట్లు మూడు మాత్రమే ఉండగా, నే

క్రూయిజ్ డ్రగ్ కేసులో ఆర్యన్ ఖాన్‌కు క్లీన్‌చిట్

ముంబై, మే 27: క్రూయిజ్ డ్రగ్ పార్టీ కేసులో బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌కు నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) క్లీన్‌చిట్ ఇచ్చింది. ముంబై క్రూయిజ్ డ్రగ్స్ కేసులో ఆర్యన్ ఖాన్‌ను గత ఏడాది అక్టోబర్‌లో అరెస్ట్ చేశారు. న్యాయస్థానాల్లో వాదోపవాదాలు, 26 రోజుల పాటు కస్టడీ అనంతరం అక్టోబర్ 28న బాంబే హైకోర్టు ఆర్యన్‌కు బెయిల్ మంజూరు చేసింది.

ఆపై తన తండ్రి బర్త్‌డేకు ముందు అక్టోబర్ 30న ఆర్యన్ ఖాన్ జైలు నుంచి బయటకు వచ్చాడు. క్రూయిజ్ షిప్‌లో రేవ్ పార్టీపై ఎన్‌సీబీ దాడుల్లో ఆర్యన్ ఖాన్ సహా 19 మందిని అరెస్ట్ చేశారు. ఆర్యన్ ఖాన్ డ్రగ్స్ కేసు బాలీవుడ్ సహా దేశవ్యాప్తంగా కలకలం రేపింది.ఈ కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న ప్రభాకర్ సాయిల్ (37) గుండెపోటుతో మృతి చెందడంతో కేసు కీలక మలుపు తిరిగింది. ప్రభాకర్ తన నివాసంలోనే గుండెపోటుతో చనిపోయినట్టు అతడి తరపు లాయర్ తుషార్ ఖండారే వెల్లడించారు. ఆయన మృతిపై కుటుంబ సభ్యులు ఎటువంటి అనుమానం వ్యక్తం చేయలేదని లాయర్ చెప్పారు.

హంగామా ప్లే తన తాజా ధప్పా హిందీ ఒరిజినల్‌ను ప్రకటించింది

హైదరాబాద్, మే 27: హంగామా డిజిటల్ మీడియా యాజమాన్యంలోని ప్రముఖ ఓటిటి ప్లాట్ ఫామ్ అయిన హంగామా ప్లే ఈరోజు తన తాజా హిందీ ఒరిజినల్ షో ధప్పాను ప్రారంభించింది. మోనాలిసా, జేభానుషాలి, అబిగలీ పాండే, క్రిస్సన్నారెట్టో, విశాల్సింగ్, సనమ్మోహోర్, స్మృతిఖన్నా, అభిషేక్కపూర్, సమ్మద్భావా, దిశాంక్అరోరా, సాక్షిశర్మ, వరుణ్ జెయిన్మ మోహిత్ దుసేజా వంటి టీవీ చలన చిత్ర నటులు నటించడమే ఈ సంకలనానికి ముఖ్యాంశం. ధప్పాలో ఐదు ప్రత్యేక మైన ప్రేమ కథలు ఉన్నాయి, ప్రతి ఒక్కటి విచిత్రమైన మలుపులు, కామెడీ, డ్రామా వంటివి ఉంటాయి. ప్రేమ స్వచ్ఛమైనది మరియు శాశ్వత మైనది, కానీ రొమాంస్‌కి సంబంధించిన అన్నికథలు సాఫీగా ఉండవు, ముఖ్యంగా అనుమానాస్పద గ్లేర్స్‌తో వచ్చినవి మరియు తరచుగా రసవత్తరమైనగా సిప్‌లుగా మారుతాయి. అలాంటి ఐదు ప్రేమకథల సమాహార మేధప్పా.ప్రతి ఒక్కరికీ తెలిసిన పట్టణంలో గర్భనిరోధక సాధనాలు కొనడానికి కష్టపడుతున్నజంట అయినా, ఒక ప్రొఫెసర్ తన చిన్నవిద్యార్థితో స్నేహం చేయడం, ఊహించిన దానికంటే కొంచెం ముందుగా గర్భందాల్చిన వధువు లేదా ఇద్దరు స్నేహితులు కుటుంబాలు ముడి వేయడానికి, ఆకస్మిక అంత్యక్రియలు అసలు రాత్రికి ముందు వారి వివాహ రాత్రిని ఆస్వాదించడానికి ప్లాన్చేస్తున్న జంట యొక్క ప్రణాళికకు భంగం కలిగిస్తాయి, ఈ జంటలు తమ బంధువులు పొరుగు వారి కనుబొమ్మల నుండి తమ సంబంధాన్ని కాపాడు కోవడానికి తమ వంతు ప్రయత్నం చేస్తారు.వారు సఫలమవుతారా లేదా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

మంత్రి కేటీఆర్ యూకే, దావోస్ పర్యటన.. రాష్ట్రానికి రూ. 4,200 కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్, మే 27: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ విదేశీ పర్యటన విజయవంతంగా ముగిసింది. యూకే, దావోస్‌లో పది రోజుల పాటు పర్యటించిన కేటీఆర్.. రాష్ట్రానికి కోట్ల విలువ చేసే పెట్టుబడులను తీసుకొచ్చారు. యూకే, దావోస్ పర్యటనలో భాగంగా 45 వాణిజ్య, 4 రౌండ్ టేబుల్, 4 ప్యానెల్ సమావేశాల్లో పాల్గొన్నట్లు కేటీఆర్ ప్రకటించారు. రూ. 4,200 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని కేటీఆర్ తన ట్విట్టర్ పేజీలో వెల్లడించారు. యూకే, దావోస్ పర్యటన విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన తన బృందానికి కేటీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ నెల 18 నుంచి 22 వరకు ఆయన లండన్ పర్యటన సాగింది. లండన్‌లో భారత హైకమిషన్ సమావేశంతోపాటు ప్రవాస భారతీయులు, యూకే ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొన్నారు. పలు ప్రతిష్ఠాత్మక సంస్థల అధిపతులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి.

వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సు కోసం మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ మే 22న సాయంత్రం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ నగరానికి చేరుకున్నారు. ఆ సదస్సులో వివిధ దేశాల రాజకీయ, అధికార, వ్యాపార ప్రముఖులతో సమావేశం అయ్యారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ ద్వారా సామాన్యులకు మెరుగైన సేవలు అన్న అంశంపై ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో కేటీఆర్ ప్రసంగించారు. పలు అంతర్జాతీయ కంపెనీలతో కేటీఆర్ సమావేశమై తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను

త్వరలోనే 750 డాక్టర్ పోస్టుల భర్తీ : డీహెచ్ శ్రీనివాస్ రావు

హైదరాబాద్, మే 27: రాష్ట్రంలో త్వరలో 750 డాక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని రాష్ట్ర ప్రజా వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ రావు వెల్లడించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలో పలు సర్కారు దవాఖానలను శ్రీనివాస్ రావు సందర్శించారు. అనంతరం జిల్లాలోని వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పీహెచ్ సీలలో ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇందులో భాగంగా వైద్యులకు శిక్షణ ఇస్తామన్నారు.

ఇకమీదట డిప్యూటీ డీహెచ్ఎంవోలు, ప్రోగ్రాం ఆఫీసర్‌ల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రతి పీహెచ్‌సీలో 3 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తామని ఆయన పేర్కొన్నారు. సర్కారు దవాఖానలో సాధారణ ప్రసవం చేస్తే రూ.3,000 అందజేస్తామని వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి తుకారాం భట్, అధికారులు పాల్గొన్నారు.

మీ బెదిరింపులకు భయపడం.. బీజేపీపై మంత్రి తలసాని ఫైర్

హైదరాబాద్, మే 27: ప్రధాని మోదీ, బీజేపీ నేతలపై మంత్రి తలసాని ఫైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశారో ప్రధాని మోదీ చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో లేదా? కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వరు. రాష్ట్రానికి ఒక వేషం, ప్రధాని మోదీ తీరొక్క డ్రెస్సు లతో షో చేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. శుక్రవారం టీఆర్ఎస్ఎల్పీలో మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి మంత్రి తలసాని మీడియాతో మాట్లాడారు.

ప్రశ్నించిన వారిని కేంద్ర సంస్థలను అడ్డం పెట్టుకొని బెదిరించాలని చూస్తే ఎవరు భయపడరన్నారు. అధికారం ప్రజలు ఇచ్చిన అవకాశం. మీ ప్రభుత్వాన్ని రద్దు చేసే దమ్ముందా.. మేము సిద్ధంగా ఉన్నామని బీజేపీకి సవాల్ విసిరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడెద్దులు లాగా అమలు అవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు.

తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాలలో అమలు అవుతున్నాయా ? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చిన సీఎం కేసీఆర్‌ను కుటుంబాన్ని కుటుంబ పాలన అని పేర్కొనడం అవివేకం అన్నారు. తెలంగాణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమాలలో కేసీఆర్ కుటుంబం పాల్గొన్నది. ఇష్టానుసారంగా మాట్లాడుతున్న బీజేపీ నేతలను కట్టడి చేయాల్సిన బాధ్యత అధినాయకత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఎంతో సురక్షితంగా ఉన్నందున భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ప్రధానికి ముఖ్యమంత్రులు ఎందుకు స్వాగతం పలికేందుకు రావడం లేదో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం. నూతనంగా 80 వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్‌లు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతున్న చరిత్ర మోదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తన స్థానం పునరుద్ధరణ కోసం రవికుమార్ దాఖలు చేసిన పిటీషన్‌ను కొట్టేసిన జిల్లా మరియు సెషన్స్ కోర్ట్

హైదరాబాద్, మే 27:షేర్ హోల్డర్/డైరెక్టర్‌గా ఉన్న తన స్థానం పునరుద్ధరించాలంటూ ఆర్ వీ రవికుమార్ దాఖలు చేసిన పిటీషన్‌ను మల్కాజ్‌గిరిలో ఉన్న 16వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జ్, రంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి డిస్మస్ చేశారు.

కోర్టు వెల్లడించిన దాని ప్రకారం, ఆర్ వీ రవికుమార్ ఓ సివిల్ కేసును లిక్కర్స్ ఇండియా లిమిటెడ్ (ఎల్ఐఎల్) మరియు దాని డైరెక్టర్లపై తన స్థానాన్ని సెప్టెంబర్ 2012 నాటి స్థితికి పునరుద్ధరించాల్సిందిగా దాఖలు చేశారు. అప్పట్లో ఆయన ఆ కంపెనీకి షేర్‌హోల్డర్/డైరెక్టర్‌గా సేవలనందించారు. అయితే ఆయన తన వాజ్యానికి అనుగుణంగా కోర్టును సంతృప్తి పరచలేకపోయారు మరియు కోర్టుకు హాజరుకాలేదు. ఈ కారణం చేత ఈ సూట్‌ను 17 జూలై 2019వ తేదీన 16వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జ్ రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి కొట్టివేసింది. రవికుమార్ మరోమారు కోర్టును తన దావా తెరువాల్సిందిగా కోరడంతో తిరిగి కేసు తెరిచారు. అయితే ఆయన తనంతట తానుగా కోర్టుకు దూరంగా ఉన్నారు. ఈ కారణంగా గౌరవనీయ కోర్టు ఈ అప్లికేషన్‌ను 25 ఏప్రిల్ 2022వ తేదీన డిస్మిస్ చేసింది.

రవికుమార్, ఆరు దావాలను పలు కంపెనీలపై గౌరవనీయ బోంబే హై కోర్టు ముందు దాఖలు చేయడంతో పాటుగా తమ కంపెనీ రవికుమార్ డిస్టలరీస్ లిమిటెడ్ నుంచి స్వాహా చేసిన మొత్తాలను రికవరీ చేయడం కోసం దావా వేశారు.

అతని ప్రవర్తన బట్టి తేలిందేమిటంటే, అతను ప్రజలను వేధించడంతో పాటుగా బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. అతను బోగస్ కేసులను వేయడంతో పాటుగా గౌరవనీయ కోర్టులు, ఇతర అథారిటీల సమయం వ్యర్థం చేస్తున్నాడు. దానితో పాటుగా గౌరవనీయ కోర్టులపై భారమూ పెంచుతూ ఇదే తరహా కేసులు వేస్తూ కోర్టులకు హాజరుకావడం లేదు. సీడీఎస్ఎల్ సైతం ఓ ఆర్డర్ జారీ చేయడంతో పాటుగా ఆర్‌కెడీఎల్ కు చెందిన షేర్లను అక్రమంగా తాకట్టు పెట్టిన కేసులో రవికుమార్ ఫైల్ చేసిన ?పిటీషన్ కూడా డిస్మిస్ చేసింది.

జూలై 4 నుంచి డా.బీఆర్. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ పీజీ పరీక్షలు

హైదరాబాద్, మే 27: డా.బీఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు సంబంధించిన పరీక్షలు జూలై 4నుంచి నిర్వహించనున్నామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

పీజీ ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్. సోషియాలజీ, ఇంగ్లీష్, తెలుగు, హిందీ, ఉర్దూ, మాస్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎమ్ కామ్, ఎంఎస్సీ. ఎమ్ఎల్ఎస్సీ, బీఎల్ఐఎస్సీ తదితర కోర్సులతో పాటు అన్ని డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యూనివర్సిటీకి సంబంధించిన పోర్టల్‌లో పరీక్షల రిజిస్ట్రేషన్ లింక్‌ను క్లిక్ చేయడం ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని, ఫీజులను టీఎస్, ఏపీ ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా ఫీజులు చెల్లించవచ్చని పేర్కొన్నారు. జూన్ 14లోగా అభ్యర్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

పల్లె, పట్టణ ప్రగతిని విజయవంతం చేయాలి

హైదరాబాద్, మే 27: పట్టణ, పల్లె ప్రగతిని నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హరీశ్ అధికారులను హెచ్చరించారు. పల్లె, పట్టణ ప్రగతితో పాటు హరితహారం కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రణాళికగా ముందుకెళ్లాలన్నారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతితో పాటు హరితహారం కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయడాన్ని సవాల్‌గా స్వీకరించాలన్నారు. పల్లె, పట్టణ ప్రగతి, హారిహారం కార్యక్రమాలకు సంబంధించి అధికారులు చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించి పూర్తి నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని, ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు. ప్రణాళిక రూపొందించుకొని, ప్రజాప్రతినిధులను కలుపుకొని పనులు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా వైకుంఠధామాల చుట్టూ బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, నీటి సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. లేకుంటే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను సంప్రదించి, ఏర్పాటు చేయాలన్నారు.

పల్లె ప్రగతి, పట్టణ ప్రగతితో పాటు హరిహారం కార్యక్రమాలకు సంబంధించి జిల్లా నుంచి మూడు ఉత్తమ, మూడు అధమ పంచాయతీలను గుర్తించనున్నట్టు కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీల్లో గ్రీన్ బడ్జెట్‌ను వాడుకోవాలని, మల్టీలేయర్ ప్లాంటేషన్ చేపట్టాలని సూచించారు. పట్టణ, పల్లె ప్రగతి కార్యక్రమాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి చెందిన సీనియర్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేస్తారని, అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా డంపింగ్‌యార్డులను పూర్తి చేయాని తెలిపారు. మండలాల వారీగా క్రీడా ప్రాంగణాల పనులు ప్రారంభించి, జూన్ 2వ తేదీన సంబంధిత ప్రజాప్రతినిధులతో ప్రారంభోత్సవాలు చేయించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామ గ్రామాన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీ కమిషనర్లు, ఎంపీడీవోలు కింది స్థాయి అధికారులు ప్రణాళికలు రూపొందించుకొని, కలిసి పని చేయాని సూచించారు. అనంతరం కమిషనర్‌లు, ఎంపీడీవోలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యాంసన్, డీఆర్‌డీఏ పీడీ పద్మజారాణి, డీపీవో రమణ మూర్తి, జిల్లా అటవీ శాఖ అధికారి అశోక్‌కుమార్, ఆయా మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూసార పరీక్షల సాగుకు రైతులను సమాయత్తం చేయాలి

సాగులో మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ హరీశ్ అన్నారు. భూసారం ఆధారంగా పంటలను సాగు చేసేలా రైతులను సమాయత్తం చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం వానకాలం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఏవోలతో పాటు ఏఈవోలు భూసార పరీక్షలు చేపట్టి, రైతులకు ఆ భూమిలో ఏ పంట వేస్తే దిగుబడి అధికంగా వస్తుందనే వివరాలు చెప్పాలన్నారు. క్షేత్ర స్థాయిలో పొలాలను పరిశీలించి, రైతు సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. పంట మార్పిడి వల్ల కలిగే లాభాలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంసన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మేరీరేఖ, వ్యవసాయ శాఖ అదనపు డైరెక్టర్లు, ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగాలకు 12.91 లక్షల దరఖాస్తులు.. పరీక్షల తేదీలు ఖరారు

హైదరాబాద్, మే 27: యూనిఫాం ఉద్యోగాలకు భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్పీఆర్బీ) వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. పోలీస్, ఎక్సైజ్, జైళ్లు, రవాణా, అగ్నిమాపక శాఖల్లోని మొత్తం 17,516 పోస్టులకు విడివిడిగా నోటిఫికేషన్లు జారీ చేయగా గడువు ముగిసే సమయానికి మొత్తం 12.91 లక్షల దరఖాస్తులు వచ్చాయని టీఎస్ఎల్పీఆర్బీ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. ఆగస్టు 7న ఎస్ఐ ప్రాథమిక అర్హత పరీక్ష, 21న కానిస్టేబుల్ ప్రాథమిక అర్హత పరీక్ష నిర్వహించనున్నారు.

2.76 లక్షల మంది మహిళలు

17,516 పోస్టులకు మొత్తంగా 7.33 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కొంత మంది ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపింది. ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలకు 3.55 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం దరఖాస్తుల్లో 2.76 లక్షల మంది మహిళలు ఉన్నారు. ఎస్ఐ ఉద్యోగాలకు 2.47 లక్షలు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు 9.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలుగులో పరీక్ష రాసేందుకు 67 శాతం మంది అభ్యర్థులు ఆప్షన్ ఎంచుకోగా, ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాసేందుకు 32.8 శాతం మంది ఆప్షన్ ఎంచుకున్నారు.

మమ్మల్ని బద్నాం చేయడం ఆపేయండి.. అమెరికాకు చైనా వార్నింగ్

న్యూఢిల్లీ, మే 27:అగ్రరాజ్యంపై చైనా ఒక్కసారిగా విరుచుకుపడింది. తమపై నిందలు వేయడం ఆపేయాలని, తమను బద్నాం చేయవద్దని సూటిగానే హెచ్చరించింది. ప్రపంచ దేశాల ముందు తమను బద్నాం చేసే పనిలో అమెరికా ఉందని చైనా అధ్యక్షుడు తీవ్రంగా విరుచుకుపడ్డారు. మొత్తం ప్రపంచ వ్యవస్థనే బలహీన పరిచేలా చైనా వ్యవహరిస్తోందని అమెరికా విదేశాగ మంత్రి ఆంటోనీ బ్లింకన్ విరుచుకుపడ్డారు. ప్రపంచ దేశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం తలెత్తేలా వ్యవహారాలు చేయవద్దని సూటిగానే హెచ్చరించారు.

అమెరికా విదేశాంగ మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతోనే చైనా తీవ్రంగా మండిపడింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి చైనాను వేరు చేసే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని, అయితే.. చైనా మాత్రం అంతర్జాతీయ ప్రమాణాలను కచ్చితంగా ఫాలో కావాలని తేల్చి చెప్పింది. ఇక ఈ వ్యాఖ్యలకే చైనా కౌంటర్ ఇచ్చింది. తమ ప్రతిష్ఠను దిగజార్చొద్దని, తమకు కళంకం తెచ్చేలా వ్యాఖ్యలు చేయవద్దని చైనా విదేశాంగ శాఖ అమెరికాను తీవ్రంగా హెచ్చరించింది.

తెలంగాణ ఫుడ్ కమిషన్ వెబ్‌సైట్ ప్రారంభం



హైదరాబాద్, మే 27:తెలంగాణలో ఆహార భద్రత వివరాలను ఎప్పటికప్పుడు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్(బివశ్రీజీనిణజీనిజీ టనీనీట ఇనీఎతిబబతినీనీ)వెబ సైట్ (లివఎబతిబివ) అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా తెలంగాణపౌరసరఫరాల శాఖ కమిషనర్ వి. అనిల్ కుమార్(ల.జీనితిశ్రీ ఎబీఎజీతీ)శుక్రవారం వెబ్ సైట్ ను ప్రారంభించారు. రాష్ట్ర ఆహార భద్రతా వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఇది ఉపయోగ పడుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో తెలంగాణఫుడ్ కమిషన్ ఛైర్మన్ తిరుమల్ రెడ్డి, సభ్యులు కె.గోవర్ధన్ రెడ్డి, ఆర్.శారద, ఎం. భారతి తదతరులు పాల్గొన్నారు.

దశాబ్దాల సమస్యలకు పరిష్కారం

హైదరాబాద్, మే 27: దశాబ్దాల రోడ్డు సమస్యను సరిష్కరించామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం మచ్చ బొల్లారం డివిజన్ సాయి బృందావన్‌కాలనీ నుంచి కొంపల్లి ఐస్ ఫ్యాక్టరీ వరకు రూ.2కోట్లతో రోడ్డు నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సేహ కాలనీ ఆర్చీని ప్రారంభించి మొక్కలు నాటారు. కాశీపురం కాలనీలో స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ రోడ్డు గుంతలు పడడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని అన్నారు. అధికారులతో రోడ్డు నిర్మాణపనుల కోసం సర్వే చేయించి అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు.

ప్రభుత్వం పరిశీలించి రూ.2కోట్లను మంజూరు చేసిందని అన్నారు. కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణనులు దాదాపు పూర్తిచేశామని అన్నారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చామని, కొత్తగా వెలిసిన కాలనీల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. విద్యుత్ సరఫరా కోసం త్రిఫేజ్ లైన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. పార్కుల స్థలాన్ని కబ్జాచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో డీఈ మహేశ్, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, కొండల్‌రెడ్డి, పరమేశ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొడుతున్న ఎంపీ బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి

ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో సీఐ వెంకటేష్ కు వినతి

రాజన్న సిరిసిల్ల, మే 27:(నేటినిజం ప్రతినిధి): మత విద్వేషాలు రెచ్చగొడుతున్న ఎంపీ బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని వేములవాడ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో సీఐ వెంకటేష్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25న కరీంనగర్ లో జరిగిన హిందు ఏక్తా యాత్రలో రాష్ట్రంలోని పవిత్ర మసీదులను ధ్వంసం చేస్తామని, మైనార్టీరిజర్వేషన్లు, ఉర్దూ బాషను తొలగిస్తామని చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మసీదులను త్రవ్వుతాం, అందులో దొరికే శవాలను మీరు తీసుకొండని, శివలింగాలు మాకుఇవ్వబడని రెచ్చగొట్టే వాఖ్యాలు చేశారన్నారు. ఆర్టికల్ 14, 15 ప్రకారం సమానత్వం, 19ప్రకారం వాక్ స్వతంత్రం, 21 ప్రకారం జీవించే హక్కు, 25 ప్రకారం మత స్వేచ్ఛ, 26, 27ప్రకారం మైనార్టీల ఆస్తులు, సంక్షేమం కోసం రాజ్యాంగంలో పొందుపరిచి ఉండగా,రాజ్యాంగాన్నే పరిహసం చేస్తూ రాష్ట్రంలోని ప్రజలను రెచ్చగొడుతూ గొడవలకుఊసిగొల్పుతున్నాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను తప్పు త్రోవపట్టించడానికి మత విద్వేశాలు రెచ్చగొడుతూ బహిరంగ ప్రకటనలు చేస్తున్న బండి సంజయ్ పై చర్యలు తీసుకొని, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడాలని కోరారు.

రైతుల జీవితాల్లో వెలుగులు నింపేలా రైతు డిక్లరేషన్

-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సాగరం వెంకటస్వామి

రాజన్న సిరిసిల్ల, మే 27:(నేటినిజం ప్రతినిధి):ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వరంగక్ లో ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్

రైతుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉందని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సాగరం వెంకటస్వామి అన్నారు. శుక్రవారం బాల్ నగర్ లోని ఐకేపీ సెంటర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు 15 వేల రూపాయలు, భూమిలేని ఉపాధి కూలీలకు పన్నెండు వేల రూపాయలు, పంట నష్టపోయిన వారికి వెంటనే పరిహారం చెల్లించేలా ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వరి, మొక్కజొన్న, మిర్చి, పత్తి, కందులు, ఇతర ధాన్యాలు ఏమున్నా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని తెలిపారు. రైతులకు మేలు జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, రైతులకు భరోసా ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, కనికరము రాకేష్, నాగుల రాము, నాగుల విష్ణు, అంజయ్య, గంటల ప్రకాష్, లింగంపల్లి కిరణ